


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 19-03-2021 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 161 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## గ్రేటర్ విశాఖ ప్రథమ పౌరురాలిగా

# హారి వెంకటకుమారి











విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రథమ మహిళగా శ్రీమతి గోలగాని హరి వెంకట కుమారి ని గురువారం జరిగిన కార్పోరేషన్ ప్రత్యేక సమావేశంలో వార్డు సభ్యులుచే ఎంపిక చేయబడ్డారు. ఇటీవల కార్పొరేషణ్ కు జరిగిన ఎన్నికలలో గెలుపొందిన వార్డు సభ్యులు చేత ప్రమాణ స్వీకారం కార్యక్రమం మరియు మేయర్, డిప్యూటీ మేయర్ పదవులకు ఎన్నిక ప్రక్రియలను జిల్లా కలక్టరు / ప్రిసైడింగ్ ఆఫీసరైన వి. వినయ్ చంద్ ప్రత్యేక సమావేశం ద్వారా నిర్వహించారు. ముందుగా కొత్తగా ఎన్నిక కాబడిన 98 వార్డుల సభ్యుల చేత ప్రమాణ స్వీకారం జిల్లా కలక్టరు చేయించారు. తదుపరి మేయర్, డిప్యూటీ మేయర్ పదవుల ఎంపికకు గూర్చి అభ్యర్ధుల నుంచి ప్రతిపాదనలు జిల్లా కలక్టరు వారు కోరిన మీదట వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నకు సంబంధించిన 11వ వార్డు మెంబరు అయిన శ్రీమతి గోలగాని హరి వెంకట కుమారిని, 21వ వార్డు మెంబరైన చెన్నుబోయిన వంశీకృష్ణ శ్రీనివాస్ మొదట ప్రతిపాదించగా, 44వ వార్డు మెంబరు బాణాల సత్య సూర్య శ్రీనివాసరావు బలపరిచారు. డిప్యూటీ మేయర్ పదవికి 52వ వార్డు మెంబరు జియ్యాని శ్రీధర్ పేరును 45వ వార్డు మెంబరు కంపా హనూక్ ప్రతిపాదించగా 55వ

తరువాయి 2లో..





మేయర్, డిప్యూటీ మేయర్‌లకు నియమిత పత్రాలు అందజేత



గ్రేటర్ ఎన్నికలలో గెలిచిన తరువాత జీవీఎంసీ కౌన్సిల్ ఛాంబర్ లో హాజరైన 6 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిని డాక్టర్ ముత్తంశెట్టి. ప్రియాంక. ఈ నేపద్యంలో ప్రియాంక మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.. యువత అంత ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి వైపే చూసిందని అన్నారు.. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు అమలు చేసి ప్రజల ముందుకు తీసుకొస్తామని చెప్పారు.6 వ వార్డు ను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు..

## దేశ చరిత్రలోనే ఇది ఓ అరుదైన ఘట్టం

### మొత్తం 86 స్థానాలకు గాను 78 బీసీ, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీలకే

### మొత్తం 52 మంది మహిళలకు అవకాశం

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి



తాడేపల్లి: రాష్ట్రమంతా పూర్తిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసి పాలక మండళ్లను ఏర్పాటు చేస్తోంది. మైదుకూరులో జనసేన గైర్హాజరు కావడంతో ఆ స్థానాన్ని వైఎస్సార్ సీపీ కైవసం చేసుకుంది. ఈ క్రమంలో గురువారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రజా తీర్పు ఎలా ఉంటే మేం అలా చేస్తాం. పవర్ ఉపయోగించి మెజారిటీ సాధించే అలవాటు మాకు లేదు. సమాజంలో ఏ వర్గాలు ఎక్కువగా ఉంటే వారే పాలన చేయాలి అని మా అధినేత తెలిపారు. వాళ్ల నుంచే నాయకులు తయారు కావాలని మా నాయకుడి ఆలోచన" అన్నారు సజ్జల.


"అందుకే మొత్తం 86 స్థానాలకు గాను 78 స్థానాలను బీసీ, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ నాయకులకు కేటాయించారు. మేయర్, చైర్మన్ల పదవుల్లో వారినే కూర్చోబెట్టారు. దేశ చరిత్రలోనే ఇది ఒక అరుదైన ఘట్టం. జనాభాలో 70శాతం పైగా ఉన్న బీసీ, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీలకు పెద్దఎత్తున ప్రాధాన్యం ఇచ్చారు. చట్టప్రకారం 45 పదవులు ఇవ్వాల్సి ఉండగా... 67 పదవులు ఇచ్చారు" అని తెలిపారు.

"మహిళలకు చట్టాన్ని మించి ప్రాతినిధ్యం ఇచ్చారు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి. ఇప్పటికే అన్ని పథకాల్లో వారికి పెద్ద పీట వేశారు. ఈ ఎన్నికల్లో 86 స్థానాలకు గాను 52 మంది మహిళలను ఎంపిక చేశారు. బీసీలకు కూడా ఇవ్వాల్సిన దానికంటే అధికంగానే కేటాయించారు. వారికి ఆర్థిక సాధికారతతో పాటు రాజకీయ సాధికారత ఉండాలని ముఖ్యమంత్రి భావించారు. బీసీల్లో 40 మందికి, మైనారిటీలకు 12, మహిళలకు 52 మందికి అవకాశం ఇచ్చారు. మంత్రివర్గంలోనూ, ఉప ముఖ్యమంత్రుల ఎంపికలోనూ ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అవకాశం ఇచ్చారు. ఇవన్నీ దేశం చరిత్రనే తిరగరాసే అంశాలు" అన్నారు సజ్జల.

## నేషనల్ నాలెడ్జ్ నెట్‌వర్క్ ద్వారా

# ఉన్నత విద్యారంగంలో విప్లవం

- రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ : నేషనల్ నాలెడ్జి నెట్‌వర్క్ ద్వారా ఉన్నత విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టినట్లు విద్యా శాఖ మంత్రి రమేష్ పోఖ్రియల్ గురువారం రాజ్యసభలో ప్రకటించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ నేషనల్ మిషన్ ఆన్ ఎడ్యుకేషన్ పథకం కింద ఐటీ మంత్రిత్వ శాఖ సహకారంతో దేశంలోని ఉన్నత విద్యాలయాలన్నింటినీ అనుసంధానం చేస్తూ హై స్పీడ్ నేషనల్ నాలెడ్జ్ నెట్‌వర్క్(ఎన్‌కేఎన్)ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఎల్లలులేని నాలెడ్జ్ సొసైటీ నిర్మాణమే లక్ష్యంగా అత్యంత విశిష్టమైన నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్వయం పథకం కింద భారత ప్రభుత్వం భారీ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులు అభ్యసించే ప్లాట్‌ఫారమ్‌ను కూడా ప్రారంభినట్లు మంత్రి తెలిపారు. దీని వలన సైన్స్, ఇంజనీరింగ్, టెక్నాలజీ, హ్యుమానిటీస్, సోషల్ సైన్సెస్, న్యాయ శాస్త్రం, మేనేజిమెంట్ వంటి అనేక విభాగాలలో ఆన్‌లైన్ కోర్సులను కూడా అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. డిజిటల్ కాంటెంట్‌ను స్థానిక భాషల్లోకి తర్జుమా చేయడం అనేది నిరంతర ప్రక్రియ. ఇప్పటి వరకు 521 కోర్సులను వివిధ ప్రాంతీయ భాషల్లోకి అనువదించినట్లు ఆయన తెలిపారు.

ప్రొఫెషనల్ కోర్సులను కూడా ప్రాంతీయ భాషల్లో బోధించాలని పదిహేనవ ఆర్థిక సంఘం సిఫార్సు చేసినట్లు

తరువాయి 2లో..





Star Facilities with Economic Price @ 999/-



Centrally located with good hospitality

- 32 " LED TV with USB drive
- E-Safe Locker
- Coffee / Tea Maker
- WIFI Internet
- 24 Hrs running hot/cold water
- Lift facility
- Standby Generator
- Complimentary Mineral Water Bottle

Hotel VB Grand

9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3
Cell : 07680-995759, 0891-2750555

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కానివ్వం



విశాఖపట్నం : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ కానివ్వం అని సిపిఎం నగర కార్యదర్శి, 78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు పేర్కొన్నారు. గెలిచిన కార్పొరేటర్లు అందరూ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా స్టీల్ ప్లాంట్ టౌన్షిప్ నుండి గెలుపొందిన సిపిఎం కార్యదర్శి గంగారావు పిఠాపురం కాలనీ లో ఉన్న సిపిఎం నగరకార్యాలయం నుండి సైకిల్ పై మున్సిపల్ కార్పొరేషన్ మెయిన్ కార్యాలయానికి వెళ్లారు. సైకిల్ పై విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటు కానివ్వం అనే బోర్డు తగిలించుకొని వినూత్నంగా నిరసన తెలియజేస్తూ వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కార్పొరేషన్ కౌన్సిల్లో తీర్మానం చేయించడానికి అన్ని పార్టీల కార్పొరేటర్ లపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. అలాగే ఏప్రిల్ 1 నుండి భారీగా పెరగ బోయే ఇంటి పన్నుల భారాలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు.

విశాఖపట్నం కార్పొరేషన్ లో అత్యధిక సీట్లను వై ఎస్ ఆర్ సి పి కి ప్రజలు పట్టం కట్టారని దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పన్నుల భారాలను వెనక్కి తీసుకోవాలని కోరారు. రాబోయే వేసవి ఎద్దడి లో నీటి కొరత లేకుండా అలాగే ప్రజా సంక్షేమ చర్యలు చేపట్టే విధంగా కౌన్సిల్లో అధికార పక్షంపై ఒత్తిడి తీసుకొస్తానని తెలిపారు.

# ఈనెల 31 న శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ వారి చాటింపు



భీమునిపట్నం : భీమిలి గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ వారి ఉత్సవాలు ఏప్రిల్ 10 నుంచి 13 వరకు నిర్వహిస్తామని ఆలయ పూజారి చౌదరి సత్యరాజు తెలిపారు.అలాగే ఈనెల 31 న అమ్మవారి చాటింపు కార్యక్రమంఏప్రిల్ 10 వ తేదీన తొలే ళ్ల ఉత్సవం

11న అనుపు మహోత్సవం,12 న పాపమ్మ పండగ ,13 న ఉగాది ( దుడ్డి అచ్చమ్మ పండగ ) నిర్వహిస్తామని తెలిపారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వాసుపల్లి ఎల్లాజీ రావు (రంగ) మాట్లాడుతూ కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా మంత్రి ముత్తంశెట్టి. శ్రీనివాసరావు సహాయ సహకారాలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ కార్యదర్శిఅప్పికొండ.అప్పలనాయుడు, కోశాధికారి ఎచ్చర్ల హరి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.దుర్గా రెడ్డి, కో ఆర్డినేటర్ కోండ్రు రామ సూరప్పడు కమిటీ సభ్యులు అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## గ్రేటర్ విశాఖ ప్రథమ పౌరురాలిగా హరి వెంకటకుమారి

వార్డు మెంబరు కె.వి.ఎన్.శశికళ బలపరిచారు. తదుపరి, ప్రిసైడింగ్ అధికారి మరియు జిల్లా కలక్టరు మేయర్ అభ్యర్థిగా శ్రీమతి గోలగాని హరి వెంకట కుమారి మరియు డిప్యూటీ మేయర్ గా జియ్యాని శ్రీధర్ ఎంపిక అయినట్లు ప్రకటించి, ధృవపత్రాలు అందించారు. ప్రత్యేక సమావేశం మొత్తం ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షించారు.

ఈ సమావేశంలో నూతనంగా ఎంపికైన వార్డు సభ్యులతో పాటు కార్పోరేషన్ ఎక్స్అఫీషియో సభ్యులైన రాష్ట్ర పర్యాటక శాఖామాత్యులు, పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు సమావేశానికి హాజరై నూతనంగా ఎంపికైన మేయర్, డిప్యూటీ మేయర్లకు మరియు వార్డు సభ్యులకు అభినందనలు తెలిపారు. జిల్లా కలక్టరు వి. వినయ్ చంద్, ఎన్నికల అబ్జర్వర్ ప్రవీణ్ కుమార్, జివిఎంసి కమిషనర్

నాగలక్ష్మి. ఎస్ తోపాటు కార్పోరేషన్ ఉన్నతాధికార్లు, మేయర్ డిప్యూటీ మేయర్ లను కలసి అభినందనలు తెలిపారు.

## నేషనల్ నాలెడ్జ్ నెట్‌వర్క్ ద్వారా ఉన్నత విద్యారంగంలో విప్లవం

మంత్రి వెల్లడించారు. ఉన్నత విద్యను మాతృభాష లేదా ప్రాంతీయ భాషల్లో బోధించాలన్న నూతన జాతీయ విద్యా విధానం మార్గదర్శకాలను పరిగణలోకి తీసుకుని అందుకు తగిన కార్యాచరణను సిఫార్సు చేసేందుకు ప్రభుత్వం ఒక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.

బీటెక్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ బ్రాంచ్‌గా బీటెక్ కోర్సులను ప్రారంభించాల్సిందిగా ఏఐసీటీఈ ఆమోదం కలిగిన అన్ని ఇంజనీరింగ్ కాలేజీలకు సూచించడం జరిగిందని విద్యా శాఖ మంత్రి మరో ప్రశ్నకు బదులిస్తూ చెప్పారు. దేశంలో ఇప్పటికే ఐఐటీలతో పాటు అనేక ఉన్నత విద్యాలయాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించి డీప్ లెర్నింగ్ ఫౌండేషన్స్, అప్లికేషన్స్, ఫౌండేషన్స్ ఆఫ్ ఏఐ, మెషీన్ లెర్నింగ్, రైన్‌ఫోర్స్‌మెంట్ లెర్నింగ్, ప్రొబలిస్టిక్ రీజనింగ్, ప్రిడిక్టివ్ అండ్ ప్రిస్క్రిప్టివ్ డేటా అనలిటిక్స్, సిస్టమ్ ఐడెంటిఫికేషన్, సైబర్ ఫిజికల్ సెక్యూరిటీ, డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్ వంటి పలు కోర్సులు బోధిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

కేంద్రీయ విశ్వవిద్యాలయాల ఏర్పాటు అనేది నిరంతర ప్రక్రియ అని విద్యా శాఖ మంత్రి మరోప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రస్తుతానికి విద్యా శాఖ ఆధీనంలో దేశంలోని వివిధ ప్రాంతాలలో 46 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు పని చేస్తున్నట్లు చెప్పారు. ఇవి కాకుండా వివిధ మంత్రిత్వ శాఖల కింద ఆయా స్పెషాలిటీలకు చెందిన కేంద్రీయ విశ్వవిద్యాలయాలు కూడా ఉన్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాలలోని ఉన్నత విద్యాలయాలకు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు దిక్సూచిలా పని చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. దేశంలోని ఉన్నత విద్యా సంస్థల్లో కేపిటల్ ఎసెట్స్ సృష్టి కోసం, విద్యార్థులకు సులభతరంగా విద్యా రుణాలను అందించేందుకు ఈ ఏడాది బడ్జెట్‌లో 9607 కోట్ల రూపాయలు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు.

# రానున్న రోజుల్లో వార్డు బలోపేతం మరియు అభివృద్ధి కార్యక్రమాలు

**- శిల్లా సరళ రాణి కరుణాకర్ రెడ్డి**



భీమునిపట్నం : జీ వి ఎం సి 2వ వార్డు పార్టీ కార్యాలయంలో వార్డు ఇంచార్జ శిల్లా సరళ రాణి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ 2వ వార్డులో మన పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన ప్రతీ కార్యకర్తకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. కానీ ఓటమి అనేది మనం కష్ట పడకపోవడం,డబ్బు వల్ల కాదని కొంతమంది చేసిన నీతి లేని ,వెన్ను పోటు రాజకీయాలు, కక్ష పూరితమైన రాజకీయాల వలన ఓడిపోయామని తెలిపారు. రానున్న రోజుల్లో వార్డు బలోపేతం మరియు అభివృద్ధి కార్యక్రమాలు ద్వారా ప్రజలకి మరింత చేరువగా ఉండాలని , నిత్యం ప్రజలకి అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని కోరారు. నూతనంగా ఎన్నికైన విశాఖ మేయర్ గోలగాని వెంకట హరి కుమారి కి మరియు కార్పొరేటర్ అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు సీనియర్ నాయకులు ,వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వినతిపత్రం అందజేత



భీమునిపట్నం : జివిఎంసి 3వ వార్డులో కొంకివీధి,అప్పికొండ వీధులలో ఉన్న కొండమీద రహదారి పై సిమెంట్ రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనీ స్థానిక జోనల్ కమీషనర్ కార్యాలయంలో సి.హెచ్ గోవిందరావు లేకపోవడంతో సూపరింటెండెంట్ కు భీమునిపట్నం బిజెపి కోఆర్డినేటర్ కె.రామానాయుడు, బిజెపి నాయకులు కె. సునీతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొంకివీధి అప్పికొండ వీధి లల్లో నివశిస్తున్న ప్రజలకు మంచి నీటి సదుపాయం ట్యాంక్ ను ఏర్పాటు చేసి కొండ క్రింద ఉన్న మోటార్ కు అనుసంధానం చేయాలనీ కోరారు. అంతేకాకుండా ఈనెల పదవ తేదీన జరిగిన జివిఎంసి ఎన్నికలలో 3వ వార్డుకు సంబంధించిన ప్రజలకు 2వ వార్డులో ఓటుహక్కు కల్పించారనీ వారిని 3వ వార్డుకు మార్చవలసినదిగా అన్నారు.ఈ సమస్యలను వీలైనంత త్వరగా అమలు చేయాలనీ ఆ వినతిపత్రం లో కోరారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు వాసుపల్లి శ్రీహరి, 3వ వార్డు నాయకులు బుగత దత్తాత్రేయ, నాయకులు బి.విజయ్ కుమార్, పైలా సత్యవతి, అవనాపు రమణమ్మ, మద్దిల పద్మారావు, తీగెల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





**కోవిడ్ వేక్సిన్ వికటించి మహిళ మృతి(పెందుర్తి)కోవిడ్ వేక్సిన్ వికటించడంతో పెందుర్తి సాయి నిరంజన్ కోలనీకి చెందిన బెల్లాన చంద్రకళ అనే మహిళ గురువారం మృతి చెందింది ఈమె మదురవాడ పిహెచ్సి లో ఔట్సోర్సింగ్ ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తుంది అయితే ఈనెల ఐదో తేదీన కొవిడ్ వేక్సిన్ రెండవ దోసు తీసుకోగ అది వికటించి పదకొండవ తెదీన అస్వస్థతకు గురై గురువారం మృతి చెందింది.**

# దాడి రమేష్ విజయ యాత్ర




గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ ఎన్నికలలో 89 వవార్డు టిడిపి అభ్యర్థి దాడి రమేష్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో గురువారం వార్డులో విజయ దరహాసంతో విజయయాత్ర చేపట్టారు. ఈ విజయయాత్రలో అధిక సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ చేపట్టారు, అడుగడుగునా మహిళలు హారతులు ఇస్తూ శుభాకాంక్షలు తెలిపారు,అలాగే మధ్య మధ్యలో కేకులు కట్ చేస్తూ రమేష్ విజయోత్సాహంతో వార్డులో కలియతిరిగారు,ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కార్పొరేటర్ గా నన్ను గెలిపించినందుకు మీ అందరికీ రుణపడి ఉంటానని వార్డు అభివృద్ధి పథంలో నడిపిస్తానని మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ మీ వాడిగా మీ అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

# 25న ప్రెస్ అకాడమీ ఛైర్మన్ జిల్లాకు రాక

శ్రీకాకుళం : రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ ఈ నెల 25న జిల్లాకు రానున్నారు. జిల్లాలో రెండు రోజుల పాటు ఆయన పర్యటించనున్నారు. మార్చి 24న ఫలక్ నుమా ఎక్స్ ప్రెస్ లో బయలుదేరి 25న ఉదయం 05.40గం.లకు శ్రీకాకుళం రోడ్డు (ఆమదాలవలస) కు చేరుకుంటారు. ఉదయం 05.50గం.లకు రైల్వేస్టేషన్ నుండి బయలుదేరి ఉదయం 06.10గం.లకు శ్రీకాకుళం ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకొని జిల్లా అధికారులు, ఇతర అధికారులతో సమావేశం కానున్నారు. ఉదయం 09.30గం.లకు ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి బయలుదేరి 10.00గం.లకు అరసవల్లికి వెళతారు. అక్కడనుండి 11.00గం.లకు శ్రీకూర్మంకు చేరుకుంటారు. ఉదయం 11.30గం.లకు శ్రీకూర్మం నుండి బయలుదేరి మధ్యాహ్నం 12.00గం.లకు శాలిహుండం చేరుకోనున్న ఆయన మధ్యాహ్నం 12.30గం.లకు శాలిహుండం నుండి బయలుదేరి 01.00గం.కు శ్రీకాకుళం ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 03.30గం.లకు అతిథి గృహం నుండి బయలుదేరి సాయంత్రం 04.00గం.లకు డా. బి.ఆర్.అంబేద్కర్ విశ్వ విద్యాలయంలో జర్నలిజం చేస్తున్న విద్యార్థులు మరియు పాత్రికేయులతో సమావేశమవుతారు. సాయంత్రం 06.00గం.లకు ఆర్ అండ్ బి అతిథిగృహంలో జిల్లా అధికారులు, ఇతర అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. మార్చి 26న ఉదయం 09.00గం.లకు ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి బయలుదేరి ఉదయం 10.00గం.లకు శ్రీముఖలింగం చేరుకుంటారు. 11.00గం.లకు శ్రీముఖలింగం నుండి బయలుదేరి మధ్యాహ్నం 12.00గం.లకు వంశధార ప్రోజెక్టు వద్ద జిల్లా అధికారులు, ఇతర అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 03.00గం.లకు వంశధార ప్రోజెక్టు నుండి బయలుదేరి సాయంత్రం 04.00గం.లకు ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకోనున్న ఆయన రాత్రి 07.00గం.లకు ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి బయలుదేరి 07.30గం.లకు శ్రీకాకుళం రైల్వేస్టేషనుకు చేరుకుంటారు. అక్కడ నుండి బయలుదేరి విజయవాడకు వెళ్లనున్నారు.

# 46 వ వార్డు కార్పొరేటర్ గా కటుమురి సతీష్ ప్రమాణ స్వీకారం



విశాఖపట్నం : గ్రేటర్ విశాఖ మున్సిపర్ కార్పొరేషన్ 46 వ వార్డు నుంచి వైసిపి అభ్యర్థిగా గెలుపుపొందిన కటుమురి సతీష్ గురువారం జివియంసి కౌన్సిల్ హాల్ లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి , రాజ్యసభసభ్యులు వి.విజయసాయిరెడ్డి కి , పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ కీ మరియు ఉత్తరనియోజకవర్గం కె.కె రాజు కి నాయొక్క కృతజ్ఞతలు తెలియజేశారు ,46వ వార్డు ని సుందరంగా తీర్చిదిందేందుకు పూర్తి కృషి చేస్తానూ వార్డు ని అభివృద్ధి బాటలో నడీపిస్తాను అని తెలియజేశారు మరియు నన్నూ గెలిపించిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు రూణపడీవుంటనని అన్నారు.

# నాడు - నేడు పేరుతో ప్రభుత్వం నిలువు దోపిడీ



పాడేరు : నాడు నేడు కార్యక్రమంలో పూర్తి స్థాయి పనులు అవ్వకపోవటం పై నిధులు దుర్వినియోగం అనే విషయం పై ఏ ఐ వై ఫ్ జిల్లా నాయకత్వం జీ. బొడ్డపుట్టు ఆశ్రమ పాఠశాలకు వెళ్లి పరిశీలించటం జరిగింది.ఈ విషయంపై జిల్లా సహాయ కార్యదర్శి అమర్,జిల్లా కార్యవర్గ సభ్యులు మున్నా లు మాట్లాడుతూ జీ. బొడ్డపుట్టు ఆశ్రమ పాఠశాలలో 42 లక్షల 48వేల 817 రూపాయలు సాంక్షన్ అయ్యినప్పటికి పూర్తి స్థాయి లో పనులు పూర్తి కాక పోవటం అనేది అధికారుల నిర్లక్ష్యం అని కళ్ళకు కట్టినట్టు కనబడుతున్నది.ఈనెల 15 లోపు పూర్తి కావాల్సిన పనులు పూర్తి కాకపోవటం తేదీలు పొడిగింపులు చేయటం జరుగుతున్నది.కనుక ఉన్నత స్థాయి అధికారులు స్పందించి త్వరగా పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అలానే అవ్వవల్సిన ఖర్చు కంటే పెద్దఎత్తున నాడు నేడు పేరుతో ప్రజా ధనాన్ని ప్రజాప్రతినిధులు, కాంట్రాక్ట్ , అధికారులు దోచుకునే పరిస్థితి కనబడుతున్నది.ఈ విషయం పై ఏ ఐ వై ఫ్ నాయకత్వం సమగ్ర సర్వే పేరుతో జిల్లా వ్యాప్తంగా అన్ని స్కూల్స్ కు సందర్శించి వాస్తవాలని వెలికి వెలుగులోకి తీసుకొస్తుందని అన్నారు.నాడు నేడు లో జరుగుతున్న అవినీతి ఏ ఐ వై ఫ్ ప్రజల ముందు పెడుతుందని పథకాల పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తే ఏ ఐ వై ఫ్ ఉరుకోదని అన్నారు.అలానే ఆశ్రమ పాఠశాలలో ప్రహరీ గోడ చాలా చిన్నది గా ఉండటం తో అక్కడ విద్యార్థినీలుకు రక్షణ లేకుండా పోయిందని వాచ్మాన్ కుడా లేకపోవంటం వల్ల అక్కడి విద్యార్థులు పట్ల అధికారులు ఎంత నిర్లక్ష్య వైఖరిని కనబరుస్తున్నారో అర్థమవుతుందని అన్నారు.అలానే హెల్త్ అసిస్టెంట్ లేకపోవటం మెడికల్ కాంప్ లు పూర్తి స్థాయిలో జరగకపోవడం లాంటి సమస్యలు హాస్టల్ లో ఉన్నాయని అన్నారు.కనుక అధికారులు స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఏ ఐ వై ఫ్ గా డిమాండ్ చేస్తూన్నామని అన్నారు.

# "హరిహర సదన్" కాటేజీ నందు రూము కు రూ.5,00,000/- విరాళం

అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నందు నూతనంగా నిర్మిస్తున్న "హరిహర సదన్" కాటేజీ నందు గల ఒక్క రూముకు విశాఖపట్నం వాస్తవ్యులు పూసర్ల. గవర రాజు రూ.5,00,000/- విరాళము ను స్టేట్ బ్యాంక్ డిడి రూపేనా దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు అందజేశారు.ఈ కార్యక్రమంలో పిఆర్వో కొండలరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దాతను ఈవో త్రినాధరావు అభినందించారు.

# ఘనంగా వాసవి క్లబ్ ఆరాధనోత్సవాలు



అక్కయ్యపాలెం : విశాఖ సిటీ పరిధిలోని శంకరమఠంలో వాసవి క్లబ్ వనితా కేసీజీఎఫ్ వైజాగ్ ఫెమీనా వారి ఆధ్వర్యంలో శ్రీ ధనలక్ష్మి ధన్వంతి - శ్రీ ధన్వంతరీ ఆరాధనోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు బీవీ సావిత్రి మాట్లాడుతూ.. తమ క్లబ్ తరపున తొమ్మిది సంవత్సరాలుగా ఫాల్గుణ మాసంలో నిర్వహిస్తున్నామని.

గత సంవత్సరమంతా కరోనా మహమ్మారి పీడించగా ఇప్పుడు మళ్లీ రెండవ దశ విజృంభిస్తున్న నేపథ్యంలో మనసుకు శరీరానికి కలిగే దోషాలు నివారించడానికి ఆది దేవత "ధన్వంతరి " నీ ఆరాధిస్తున్నాము అని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి మంగా మణి, పద్మావతి, సాహిత్య, సుజన,సుభద్ర తదితరులు అధ్యక్షత వహించారు.



*31 వ వార్డు టీడీపీ కార్పోరేటర్ వానపల్లి రవికుమార్ కార్పోరేటర్ గా ప్రమాణ స్వీకారం మహోత్సవానికి సైకిల్ పై బయలుదేరిన దృశ్యం*

### చేస్తున్న సేవలను విస్తరించేందుకే

# రాజకీయరంగ ప్రవేశం

***- 60వ వార్డ్ వైకాపా కార్పొరేటర్ పి వి సురేష్***



ములగాడ: తాను చేస్తున్న సేవలను విస్తరించేందుకే రాజకీయరంగ ప్రవేశమని ప్రకటించిన 60వ వార్డు కార్పొరేటర్ పివి సురేష్ తన మాటను నిలబెట్టుకున్నారు. తాను ప్రకటించిన మాదిరిగానే కార్పొరేటర్ గా గురువారం ప్రమాణస్వీకారం చేసిన వెనువెంటనే జివిఎంసి కమీషనర్ ను కలిసి తన పూర్తి పదవీకాలంలో ఎటువంటి గౌరవ వేతనాన్ని స్వీకరించబోనని లిఖితపూర్వకంగా తెలియజేసారు.

ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అహర్నిశలు వార్డు అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తూ ఈ ప్రక్రియలో అవినీతికి తావులేకుండా ప్రజాహిత పాలనసాగించాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే మొత్తం పదవీకాలంలో ఎటువంటి గౌరవభృతిని స్వీకరించబోనని లిఖితపూర్వకంగా తెలియజేసినట్లు స్పష్టం చేశారు.

### విశాఖ వైకాపా నగర అధ్యక్ష పదవికి

# వంశీకృష్ణ శ్రీనివాస్ రాజీనామా?



**విశాఖపట్నం** : విశాఖ కార్పొరేషన్ మేయర్ పదవి నగర వైకాపాలో చిచ్చు రేపింది. మేయర్ పదవి ఇవ్వనందుకు నిరసనగా ఆ పార్టీ నగర అధ్యక్ష పదవికి వంశీకృష్ణ శ్రీనివాస్ రాజీనామా చేశారు. మేయర్ పదవి ఇస్తామని చెప్పి వంశీకృష్ణతో కార్పొరేటర్గా పోటీ చేయించారని.. పార్టీ అత్యధిక స్థానాల్లో గెలిచాక ఆయన్ను మోసం చేశారంటూ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వంశీకృష్ణకు సీఎం జగన్ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

మరోవైపు వంశీకృష్ణ మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లో తానొక దురదృష్ట వంతుడినని వ్యాఖ్యానించారు. కొన్నిశక్తులు అలా అడ్డుకుంటాయని.. వాళ్లకి దేవుడే సమాధానం చెబుతాడన్నారు. త్వరలో సీఎం జగన్కు కలుస్తానని చెప్పారు. సీఎంను కలిశాక కార్పొరేటర్గా ఉండాలా? వద్దా? అనేదానిపై ఆ తర్వాత నిర్ణయం తీసుకుంటానన్నారు.

# గీతం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిభిరం

సాగర్నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ విద్యార్థుల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వార్షిక ప్రత్యేక శిభిరం గురువారం స్థానిక చిన ఉప్పాడలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రారంభం ఆయింది. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ ముఖ్యఅతిథిగా హజరై ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిభిరాన్ని ప్రారంభించారు. విద్యార్థులలో సేవా భావాన్ని పెంచడానికి, సమాజంలోని వివిధ అంశాలపై అవగాహన పెంచుకోవడానికి ఎన్ఎస్ఎస్ దోహద పడుతుందన్నారు. గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్రభుత్వ పాఠశాలలను, సమీపంలోను గ్రామాలను దత్తతకు స్వీకరించి అభివృద్ధి, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ అల్లూరి శ్రీనివాసు మాట్లాడుతూ గీతం ఇంజనీరింగ్, సైన్స్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, మేనేజ్మెంట్, నర్సింగ్, వైద్య విద్యార్థులు దాదాపు వెయ్యి మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లుగా నగర పరిధిలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో ప్రజలలో అవగాహన కల్పించడానికి గీతం వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థినులు ఎన్ఎస్ఎస్ తరుపున విశేష కృషి చేశారని వెల్లడించారు. పాఠశాలల దత్తత సందర్భంగా విద్యార్థులకు వివిధ నైపుణ్యాలతో పాటు కెరీర్ గైడెన్స్, కరోనా జాగ్రత్తల వంటివి తెలియజేస్తామన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎమ్.ఆర్.ఎస్.సత్యనారాయణ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఈశ్వర్రెడ్డి హజరై గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్లను అభినందించారు.



*గ్రేటర్ విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కి శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీజేపీ కార్పొరేటర్ గంకల కవిత*

# మార్చి 20 న స్టీల్ప్లాంట్లో 'ఉక్కు కార్మిక గర్జన" సభ



విశాఖపట్నం : విశాఖ స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అఖిల భారత ట్రేడ్యూనియన్ నాయకులతో తేది. 20-3-2021 (శనివారం) సా॥ 4గంటలకు విశాఖ స్టీల్ప్లాంట్లోని త్రిష్ణా గ్రౌండ్లో భారీ బహిరంగసభ జరుగుతుంది. అఖిలభారత ట్రేడ్ యూనియన్ నాయకులైన గుర్రం సంజీవరెడ్డి (ఐఎన్టియుసి అఖిల భారత అధ్యక్షులు), తపన్సున్ (సిఐటియు ఆలిండియా ప్రధాన కార్యదర్శి), అమర్జిత్ కౌర్ (ఎఐటియుసి ప్రధాన క్యాదర్శి), రియాజ్ అహ్మద్ (హెచ్ఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షులు), డి.కె.పాంథే (బిఎంఎస్ జాతీయ కార్యదర్శి), పి.గౌతమ్రెడ్డి (వైఎస్ఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు), జి.రఘురామ రాజు రాష్ట్ర అధ్యక్షులు (టిఎన్టియుసి)లు ప్రసంగిస్తారు. విశాఖ కార్మికవర్గం యావత్తు ఈ సభను జయప్రదం చేయాలని కోరుతున్నాం.

కేంద్ర మంత్రులు విశాఖ స్టీల్ప్లాంట్పై రెచ్చగొట్టే విధంగాను, అహంకార పూరితంగాను ఇచ్చే ప్రకటనలను విరమించుకోవాలని కోరుతున్నాం. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మాల సీతారామన్ మార్చి 15న పార్లమెంట్లో చేసిన ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రైవేటీకరించడానికి పార్లమెంట్లో చెప్పిన 10 కారణాలు విశాఖ స్టీల్ప్లాంట్కు వర్తించవు. 1)మూలధనం కొతర, 2)పాత కాలపు యంత్ర పరికారాలు, 3)కాలం చెల్లిన సాంకేతిక, 4) తక్కువ వినియోగ సామర్థ్యం, 5)ఆస్తులు, అప్పుల వాటా నిర్మాణం సరిగా లేకపోవడం, 6)ఉద్యోగుల సంఖ్య ఎక్కువగా వుండటం, 7) బలహీనమైన మార్కెటింగ్, 8) మార్కెట్ పోటీని ఎదుర్కొనే సత్తాలేకపోవడం, 9) ఆవిష్కరణలు కొరవడడం, 10) ప్రభుత్వ ఆర్డరుపై ఎక్కువ ఆధారపడడం.

కేంద్ర ప్రభుత్వం పెట్టుబడులు సమకూర్చకపోయినా సొంత లాభాల నుంచి పెట్టుబడులు పెట్టి 12లక్షల టన్నుల నుంచి 63 లక్షల టన్నుల సామర్థ్యానికి పెంచుకున్న చరిత్ర విశాఖ స్టీల్ప్లాంట్ది. సొంతగనులు సమకూర్చకపోయినా భారీ విస్తరణ సొంత మూలధనంతో చేయగలిగింది. సాంకేతికతలోను, నాణ్యతలోను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందింది. అందుకే మార్కెటింగ్ ఉత్పత్తులు మిల్స్ నుంచి బయటికి రాగానే మార్కెట్లో తన్నుకుపోతున్నారు. విశాఖ స్టీల్ప్లాంట్కు అత్యంత గిరాకీ వున్నది. భిలాయ్తో సమానమైన ఉత్పత్తి జరుగుతున్నా భిలాయ్ కంటే తక్కువ మంది కార్మికులతో రేటెడ్ కెపాసిటీ కి మించి ఉత్పత్తి సాధిస్తున్నాం. అందుకే జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతిని సాధించగలిగాం. కేవలం ప్రభుత్వ విధానాల వల్ల, వడ్డీల భారం వల్ల అప్పులు పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం గనులు సమకూర్చి అప్పులను ఇక్విటీ క్రింద మార్చితే విశాఖ స్టీల్ప్లాంట్కు అన్ని సమస్యలు శాశ్వితంగా పరిష్కారమౌతాయి.

కేంద్ర బిజెపి ప్రభుత్వం కేవలం కార్పొరేట్లకు కారుచౌకగా అమ్మడం కోసమే విశాఖ స్టీల్ప్లాంట్ను వ్యూహాత్మక అమ్మకం చేయాలని నిర్ణయించారు. విశాఖ స్టీల్ప్లాంట్ను ఏ తప్పుపట్టడానికి అవకాశం లేనందునే ' బిజెపి ప్రభుత్వం పరిశ్రమలు నడపం, అమ్మివేస్తాం, లేకపోతే మూసేస్తాం' అనే తప్పుడు విధానం దేశద్రోహం తప్ప మరొకటికాదు. దేశ సంపదను ప్రైవేట్, కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని కార్మిక సంఘాలన్నీ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు మా పోరాటం కొనసాగుతుంది. మార్చి 28న ఢిల్లీ ప్రాంతంలో ఆందోళన చేస్తున్న కిసాన్ మోర్చ నాయకులతో భారీ సభ వుంటుంది.

ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ చైర్మన్ ఆదినారాయణ, దాసరి సురేష్బాబు, డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



*గ్రేటర్ విశాఖ మేయర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మేయర్ గొల్లగాని హరి వెంకట కుమారి కి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు కంచరానా గాయత్రి, తదితరులు.*



# సబ్ కలెక్టర్ ఘనంగా సన్మానం

### మున్సిపల్ కమిషనర్ కనకాంబరాలు, కార్యాలయం సిబ్బంది

నర్సీపట్నం : మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని సబ్ కలెక్టర్ ఎన్ మౌర్య అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న సబ్ కలెక్టర్ ఎన్నికల విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బందిని కలసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ మొదలయిన నాటి నుండి ముగిసే వరకు అధికారి స్థాయి నుండి దిగువ స్థాయి సిబ్బంది వరకూ అహర్నిశలూ వారికి అప్పగించిన పనులలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా అంకితభావంతో పని చేశారని కొనియాడారు. అదేవిధంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా సాఫీగా ఎన్నికలు నిర్వహించేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసు అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. ప్రతీ విషయాన్ని ప్రజలకు తెలిసే విధంగా ఎప్పటికప్పుడు మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేసిన ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేసుకుంటున్నానన్నారు. మున్సిపల్ కమీషనర్ ఎన్ కనకారావు మాట్లాడుతూ సబ్ కలెక్టర్ గారి సారధ్యంలో ఎటువంటి సమస్యలు లేకుండా సమన్వయంతో ఎన్నికల విధులను నిర్వహించిన ఎలక్షన్ ఆఫీసర్స్, మాస్టర్ ట్రై నర్లకు , ఎన్నికల సిబ్బందికి పురపాలక సంఘం తరపున ప్రత్యేక అభినందనలు తెలియ జేసుకుంటున్నానన్నారు.

మున్సిపల్ ఎన్నికలలో ఎటువంటి సమస్య తలెత్తకుండా ప్రశాంతంగా నిర్వహించిన సబ్ కలెక్టర్ ఎన్ మౌర్య ను మున్సిపల్ కమిషనర్ ఎన్ కనకారావు, మరియూ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ కనకారావు, పట్టణ సీఐ స్వామి నాయుడు, ఎలక్షన్ అధికారులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## నిత్యజీవితంలో భాగమైన టెక్నాలజీ

ఇప్పటి తరానికి- అంటే 2000 సంవత్సరం తర్వాత పుట్టినవాళ్లకు (పోస్ట్ మిలీనియం జనరేషన్‌కు) టెక్నాలజీ ప్రధాన సాధనం, ఆసక్తి. ఈ టెక్నాలజీ ఆధారిత పరికరాలతో పనిచేస్తుంటారు. ఆధునిక సౌకర్యాలు పొందుతుంటారు. ఇలా నిత్యజీవితంలో భాగమైన టెక్నాలజీతోనే వాళ్ల అనుబంధం పెనవేసుకుంటున్నది. ఏ ఫుడ్ ఏ హోటల్‌లో బాగుంటుందో ఆన్‌లైన్ రివ్యూలు చూసి తెప్పించుకుంటారు. ఎలాంటి బట్టలు కావాలన్నా, సినిమాలు చూడాలనుకున్నా, ప్రయాణాలు చేయాలనుకున్నా, డాక్టర్‌ను కలువాలనుకున్నా ప్రతిదానికీ ఆన్‌లైన్ మార్గమే పరిష్కారం. ఎలక్ట్రానిక్ టెక్నాలజీపైనే విస్తృతంగా ఆధారపడే 'ఇ- జనరేషన్' ఇది. మొబైల్ ఫోన్ ద్వారా కంఫర్ట్ జోన్‌ను ర్పరుచుకున్న తరం ఇతరత్రా కోల్పోతున్నదేమిటో అర్థం చేసుకోలేకపోతున్నది.

యువతరంలో కొందరు ఊహాలోకంలో విహరిస్తూ, సినిమాలు, రకరకాల మీడియాల ప్రభావాలకు లోనవుతూ ప్రేమ, పెండ్లి పేరిట జీవితాలను గందరగోళానికి గురిచేసుకుంటున్నారు. కాలేజీ చదువులప్పుడే తప్పనిసరిగా ప్రేమించాలి, లేకుంటే జీవితం వ్యర్థం అనుకుంటున్నారు. కొంతకాలానికే ప్రేమ విఫలమయిందంటూ ప్రాణాలు తీసుకుంటున్నారు. మరికొందరు ఎదుటివారిపై ప్రతీకార చర్యలకు దిగుతున్నారు. కొన్నిసార్లు తమ ప్రేమను తల్లిదండ్రులు అంగీకరించడంలేదని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వార్తలు తరచూ మీడియాలో కనిపిస్తున్నాయి. తాజాగా.. పెద్దపల్లి జిల్లాలో ఓ యువకుడు తన ప్రియురాలు చనిపోయిందని ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లో తన ప్రేమను నిరాకరించిందంటూ ఓ ఇంటర్ అమ్మాయిని యువకుడు పొడిచి చంపాడు. మహబూబ్‌నగర్ జిల్లాలో తల్లిదండ్రులు తమ పెండ్లికి అంగీకరించడం లేదంటూ యువతీయువకుల జంట ఆత్మహత్యకు పాల్పడింది. ఇలా అర్ధాంతరంగా బతుకులను ముగించేస్తున్న ఘటనలు సమాజానికి ఆందోళనకరమైన పరిణామం. ఆధునిక శాస్త్ర సాంకేతికాభివృద్ధితో అద్భుత ప్రగతి సాధిస్తున్నట్టు ఒకవైపు భావిస్తుంటే, మరోవైపు మానవ జీవితంలో ఇలాంటి అపసవ్యతలు ఎందుకు సంభవిస్తున్నాయనేది విశ్లేషించుకోవాల్సిన అంశం.

ఈ తరానికి స్వతంత్రంగా ఉండాలనే కోరిక ఎక్కువగా ఉంటుంది. డామినేట్ చేస్తుంది. తమ కంఫర్ట్ జోన్‌కు ఇబ్బందికరమనుకుంటే ఎలాంటివారినైనా, ఎలాంటి పరిస్థితులనైనా ఎదిరించాలనుకుంటారు. తల్లిదండ్రులతో ఎక్కువగా కలిసి ఉండాలనే ఆలోచన ఉండదు. అలాగే బంధుమిత్రులు.. వాళ్లతో అనుబంధాల విషయంలోనూ భిన్నంగానే ప్రవర్తిస్తుంటారు. ఇలా ఒకవైపు ఏకపక్షంగా జీవించే లక్షణాలుండేవారికి, మరోవైపు కొన్ని సమస్యాత్మక పరిస్థితుల్లో దృఢంగా, ఆత్మవిశ్వాసంతో నిలదొక్కుకునే ట్కస్థైర్యం లోపించడం విచిత్రకరంగా అనిపిస్తుంది. వీటికి కారణాలను అన్వేషిస్తే- పెరుగుతున్న పోటీ, అవాస్తవిక జీవిత లక్ష్యాలు, ఒంటరితనానికి లోనుకావడం వంటి అంశాలని భావించవచ్చు. జీవన నైపుణ్యాలను తగినంతగా అలవరుచుకోలేనప్పుడు సమస్యలు వారిని భయపెడతాయి. ఇతరుల నుంచి సరయిన సహాయ సహకారాలు పొందకుండా రకరకాల ఆలోచనలతో నిర్ణయాలకు వస్తుంటారు. ఇప్పటి ఆధునికత ఆత్మనిబ్బరాన్ని కలిగించలేకపోతున్నది. 'ఇ- జనరేషన్'కు ఇంగితం లోపిస్తున్నది. దానిని సరిదిద్దాల్సి ఉన్నది. టీనేజ్, యువతీయువకులకు విపరీత ఆలోచనలు రావడానికి కారణాలను అనేక రకాలుగా విశ్లేషించుకోవచ్చు. పరిణతి లేకపోవడం, ఎమోషనల్‌గా తొం దరపడటం అనిపించినప్పటికీ వాటికీ పరిష్కారాలను పరిశీలించాలి. ఇంటిలో తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులు, విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, స్నేహితులు, బయట ఇరుగుపొరుగు.. వీరందరితో అనుబంధాలు కూడా కీలక ప్రభావం చూపుతాయని గమనించాలి. అలా పెరిగేవారిలో తొందరపాటు ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవడం తక్కువ. పలు సందర్భాల్లో సమస్యలకు పరిష్కార మార్గాలను పరిశీలించే స్వభావం అలవడుతుంది. తీవ్ర నిర్ణయాలకు వచ్చేవారి లక్షణాలను గమనిస్తే- వాళ్ల ప్రవర్తనలో విపరీత ధోరణులుంటాయి. మాట్లాడటం, నిద్రపోవడం, తినడంలో తేడాలను గమనించాలి. ఇవన్నీ అయితే ఎక్కువగా ఉంటాయి లేదా అసలు ఉండవు. మానసికంగా కుంగుబాటులో ఉంటారు. ఏడుస్తుంటారు. బిగుసుకుపోతారు. చూపుల్లో, చేతల్లో అశాంతి కనిపిస్తుంది. స్తబ్ధుగా లేదా దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు కనిపిస్తారు.

# నామినేషన్లు దాఖల్




యానాం : మన నియోజకవర్గంలో ఏప్రిల్ ఆరో తారీఖున అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి రంగస్వామి గురువారం ఉదయం మరో సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థి లుగా అ మరో నలుగురు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో రంగస్వామి మరో నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం యువత తో కలిసి ర్యాలీగా నడుచుకుంటూ వచ్చి ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయంలో దవులూరి పత్తి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి అమాన్ శర్మ కి మద్దతుదారులతో కలిసి నామ పత్రాలను సమర్పించారు. ఈనెల 12వ తేదీ నుంచి మొదలైన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా గురువారం నాటికి 11 నామినేషన్లు దాఖలయ్యాయి నేటితో ముగియనున్న నామినేషన్ల ప్రక్రియ నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థులుగా మరికొందరు నామినేషన్ వేసేందుకు సిద్ధమవుతున్నారు.

## జగ్గు గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి

### - గ్రామాల్లో మల్లాడి ,రంగ సామి రోడ్ షో



యానాం: యానాం ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఎన్ రంగ సామి రెండవ రోజు గురువారం ఉదయం యానాం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు మల్లాడి కృష్ణారావు తో కలిసి స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయంలో రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం నియోజకవర్గం పరిధిలోని వెంకట్ నగర్, మెట్టుకూరు, గోపాల్ నగర్, రమాబాయి నగర్, కనకాల పేట తదితర ప్రాంతాలలో రోడ్ షో నిర్వహించి ఓటర్లను అభ్యర్థించారు. ఏప్రిల్ 6వ తేదీన జరగనున్న ఎన్నికలలో జగ్గు గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని నాయకులు మల్లాడి అభిమానులు రంగస్వామి రోడ్ షోకి అపూర్వ స్వాగతం పలికారు. పూలమాలలు వేసి శాలువాలతో రంగసామిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రామాల్లోని పలువురు మహిళలు రంగస్వామి కి హారతులతో స్వాగతం పలికారు.

స్థానిక నాయకులు వేగేశ్న గోపాల్ రాజు, భాస్కర్ రాజు, పెండెం సూర్య ప్రకాష్ , ముదునూరి సహదేవ రాజు తదితరులు గోపాల్ నగర్ లో ఘనంగా స్వాగతం పలికారు.



అదేవిధంగా యానం శివారు కనకాల పేట లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోన కొండ బాబు, కోన సత్తయ్య, కోన వెంకన్నబాబు, దవులూరి సత్యనారాయణ, గొర్రెల వీర వెంకట సత్యనారాయణ, కనకాల శ్రీనివాస్ తదితరులు రంగస్వామి , మల్లాడి రోడ్ షో కి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించారు.

# కవి సమయం

## గగన కుసుమం

సాక్షిగా వస్తాను
ఈ భువనం నుండి గగనానికి
సామాన్యుడి బతుకుని
కన్నీటి నదిలో
కష్టాల నావపై
పయనింప చేస్తున్న
రాజకీయ నాయకుల చరిత్రలను
వివరించడానికి
సాక్షిగా వస్తాను
విద్య వినయములకు
స్వస్తి చెప్పి
తప్పుదోవ పడుతూ
మత్తు గమ్మత్తులకు
చిత్తు చిత్తుగా
బానిసలవుతున్న
యువతీయువకుల
విలాసాలను
విశదీకరించడానికి
సాక్షిగా వస్తాను..

**ఆకాశం సత్యప్రకాష్**

# పంచాంగం

| మాసం : ఫాల్గుణ; తిథి :చవితి రా. 9.3<br>భరణి పూర్తి (24-0)వ.సా. 4.32ల 6.18 | గురువారం<br>19-03-2021 |
|---|---|

a **మేషం** : మనోధైర్యం వలన అనుకున్న పనులు పూర్తి చేస్తారు. శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. చేపట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తి చేస్తారు. సామాజిక కార్య క్రమాల పట్ల ఆసక్తితో వ్యవహరిస్తారు. కళ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. క్రీడలు, పోటీల్లో రాణిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెంచుకుంటారు. శ్రీమతి శ్రీవారు ఆరోగ్య విషయంలో ఆందోళన పడతారు. రాజకీయ వ్యక్తులకు చికాకులు తప్పవు.

b **వృషభం** : నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. స్పెక్యులేషన్ కలిసివచ్చును. మీ లక్ష్యసాధనకు ప్రముఖులు, ప్రభుత్వ అధికారుల సహకారం అందుతుంది. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. అవివాహితులకు అనుకూలం. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

c **మిథునం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యంపై దృష్టిసారిస్తారు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత వహించండి. ఆత్మీయులకు ఒక ముఖ్య సమాచారం అందించడం వల్ల మీ గౌరవ ప్రతిష్టలు ఇనుమడిస్తాయి.

e **కర్కాటకం** : వైద్య రంగంలో వారికి శ్రేయస్కరం. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మిత్రులలో ఒకరికి వీడ్కోలు పలుకుతారు. స్త్రీలకు చుట్టు ప్రక్కల వారితో సత్సంబంధాలు నెలకొంటాయి. విద్యార్థులలో నూతనోత్సాహం చోటు చేసుకుంటుంది. వాహన యోగం పొందుతారు.

e **సింహం** : ఖర్చులు అధికంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలకు సంబం ధించిన ఒక నిర్ణయం తీసుకుంటారు. ఆడిటర్లకు విశ్రాంతి లభించును. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందోళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు.

f **కన్య** : కుటుంబీకుస మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మార్కెటింగ్ రంగాల్లో వారికి అనుకూలత. నిరుద్యోగులతు ఆశాజనకం. దైవ, శుభకార్యాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. స్త్రీలు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు.

g **తుల** : ప్రేమికుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తవచ్చు. వాహన చోదకులు వాహనం నడుపునపుడు మెలకువ వహించండి. ఆత్మీయులతో విందులు, పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. వస్త్ర, బంగాలు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది.

h **వృశ్చికం** : స్త్రీలకు అపరిచిత వ్యక్తుల విషయంలో మెలకువ అవసకం. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. భాగస్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వస్త్రాలు, వస్తువులు అమర్చుకుంటారు.

i **ధనుస్సు** : టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగాలలో బాగా అభివృద్ధి చెందుతారు. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. సన్నిహితుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. స్త్రీలకు విలువైన వస్తువులు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు సంతృప్తి, పురోభివృద్ధి.


j **మకరం** : మీ ముఖ్యుల కోసం ధనం బాగా వెచ్చించవలసి వస్తుంది. నూతన దంపతులకు ఎడబాటు తప్పదు. ఉద్యోగస్తులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. మీ సంతానం మొండి వైఖరి మిమ్ములను చికాకు పరు స్తుంది. దూరపు బంధువుల ఆరోగ్య విషయంలో ఆందోళన చెందుతారు. అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవతారు.

k **కుంభం** : నిరుద్యోగులకు సదవకాశాలు లభిస్తాయి. మీ యత్నాలకు సన్ని హితులు అన్నివిధాలా సహకారం అందిస్తారు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. ప్రయాణాలు, బ్యాంకింగ్ వ్యవహారాల్లో మెలకువ వహిం చండి. విదేశీ యత్నాలు ఫలించగలవు.

L **మీనం** : మీ సంతానం ఉన్నత విద్యావకాశాల గురించి ఆందోళన చెందు తారు. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. బంధు మిత్రుల కలయికతో నూతన ఉత్సాహం కానవస్తుంది. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం.నిర్మాణ పనులలో జాప్యం,

# ఆపదలో ఆదుకునే నారసింహుడు

## సంకీర్తన



నరసింహస్వామి తన భక్తుడైన ప్రహ్లాదుడిని రక్షించడం కోసమే ఆవిర్భవించాడు కనుక, భక్తులను ఆదుకోవడంలోను .. అనుగ్రహించడంలోను ఆయన ఎంత మాత్రం ఆలస్యం చేయడని అంతా విశ్వసిస్తుంటారు. ఆ స్వామి కొలువైన ప్రాచీనమైన క్షేత్రాల్లో ప్రకాశం జిల్లా పరిధిలో గల 'సింగరాయ కొండ' ఒకటిగా కనిపిస్తూ వుంటుంది. ఈ క్షేత్రం మహిమాన్వితమైనదని చెప్పబడే ఎన్నో సంఘటనలు ఇక్కడ కథలు .. కథలుగా వినిపిస్తూ వుంటాయి.

పూర్వం ఈ స్వామిని అర్చించే పూజారి, పసివాడైన తన బిడ్డతో సహా ఆలయానికి వెళ్లి, స్వామివారికి నైవేద్యం సమర్పించి వెనుతిరిగాడట. తన బిడ్డను ఆలయంలో మరిచిపోయి వెళ్లిన ఆయనకి, చాలా సేపటి తరువాత ఆ విషయం గుర్తుకు వచ్చింది. తన మతిమరుపుకు తిట్టుకుంటూ, పరుగు పరుగున ఆలయం దగ్గరికి చేరుకున్నాడు. పిల్లవాడు ఆకలితో ఏడుస్తూ ఉంటాడని అనుకుంటూ, ఆతృతగా తలుపులు తెరిచాడు.

ఆలయంలో ఆడుకుంటోన్న పిల్లవాడిని చూసి ఆనందంతో పొంగిపోయాడు. పిల్లవాడిని అక్కున చేర్చుకుని "ఆకలి వేయలేదా?" అని అడిగితే, నరసింహస్వామి మూర్తిని చూపించి ఆయన తనకి అన్నం తినిపించాడని చెప్పాడట. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా ఉన్నాడని చెప్పడానికి ఇదొక నిదర్శనమని చెబుతుంటారు. ఇక్కడి నారసింహుడు మనసున్నవాడనీ .. మహిమగలవాడనీ .. ఆపదలో ఆదుకునే బంధువని విశ్వసిస్తుంటారు.

### ఈ శకునం శుభసూచకమే !

ఏదైనా ఒక ముఖ్యమైన పనిమీద ఎక్కడికైనా వెళ్లాలని అనుకున్నప్పుడు, శకునం చూసుకుని బయలుదేరుతూ వుంటారు. కాస్త ఆలస్యమైనా మంచి శకునం చూసుకునే అడుగు బయటికి పెడుతుంటారు. ఇలా మంచి శకునం చూసుకుని బయలుదేరడం వలన, వెళ్లిన పని సఫలీకృతమవుతుందనే విశ్వాసం పూర్వకాలం నుంచీ వుంది. ఎవరికి వాళ్లు తాము తలపెట్టేకార్యాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తికావాలనే ఆశిస్తారు. అందుకే శకునానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుంటారు.

ఈ నేపథ్యంలో కొన్ని శకునాలు మంచివిగా ... మరికొన్ని శకునాలు అందుకు విరుద్ధమైనవిగా చెప్పబడుతున్నాయి. ఇక కార్యసిద్ధిని కలిగించే శకునాలలో పూలు - పండ్లు కనిపిస్తూ వుంటాయి. సాధారణంగా దైవదర్శనానికి వెళ్లాలని అనుకోగానే ముందుగా గుర్తుకువచ్చేది పూలు .. పండ్లే. భగవంతుడిని పూలతో అలంకరిస్తూ .. అర్చిస్తూ వుంటారు. ఆయనకి వివిధరకాలైన పండ్లను నైవేద్యంగా సమర్పిస్తూ వుంటారు.

ఇక శుభకార్యాలలోను పూలు - పండ్లకి ప్రధానమైన స్థానం ఇవ్వబడుతుంది. ఇవి లేకుండా శుభకార్యమనేది జరగనే జరగదు. దీనినిబట్టి పూలు - పండ్లు ఎంతటి శు భప్రదమైనవో అర్థంచేసుకోవచ్చు. అందువలన పూలబుట్టతో గానీ .. పండ్లబుట్టతో గాని ఎవరైనా ఎదురురావడం శుభసూచకంగా విశ్వసించడం జరుగుతోంది. పూలతోను ... పండ్లతోను కూడిన శకునం మంచిదిగా భావించి వెంటనే బయలుదేరవచ్చని స్పష్టం చేయబడుతోంది.

# నైతికంగా నర్సీపట్నంలో వైసిపి ఓడింది

## : పార్టీపరంగా టీడీపీకి 793 ఓట్లు మెజార్టీ

## లెక్కలడుగుతారనే భయంతోనే మామిడి శ్రీను టాపిక్ తెరపైకి

## టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్



నర్సీపట్నం : మున్సిపల్ ఎన్నికలలో టిడిపి కి పట్టణ ప్రజలు 793 ఓట్లు మెజారిటీ ఇచ్చి నైతికంగా టీడీపీ గెలిపించారనీ....వైసీపీ పార్టీ ఓడిపోవడం జరిగిందనీ... టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. 25 26 వార్డులలో వైసిపి అభ్యర్థిని గెలిపించేందుకు తెచ్చుకున్న డబ్బులను లెక్కలు అడుగుతారనే ఉద్దేశంతోనే మామిడి శ్రీను టాపిక్ ను తెరపైకి అని ఆరోపించారు. 25, 26 వార్డులలోని ప్రజలు టిడిపికి అత్యధిక మెజార్టీ ఇచ్చి ప్రలోభాలకు గురిచేసి డబ్బును ప్రవాహంలా పంపిణీ చేసిన వారిని చెప్పుతో కొట్టినట్లు చేశారని ఎద్దేవా చేశారు.తాను ముందుగానే చెప్పినట్లు నమ్మక ద్రోహులను, వెన్నుపోటు దారులను ఎమ్మెల్యే తన వెంట తిప్పుకున్నట్లు తమ పార్టీలో చేర్చుకోబోమని మరోసారి స్పష్టం చేశారు.మామిడి శ్రీను అనే వ్యకి వైసీపీలో ముందే చేరి ఎన్నికల్లో సిటు రాక స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి మళ్ళీ అదేపార్టీలో కండువా వేసుకోవడం సిగ్గుచేటన్నారు. వెన్నుపోటు దారులను,అమ్మపాలుతాగి అమ్మను పొడిచిన వాళ్ళను టీడీపీ గడప తొక్కే ప్రసక్తే లేదన్నారు. ఓటర్లను భయపెట్టి, భయబ్రాంతులకు గురిచేసినప్పటికి బొడ్డేపల్లి, బలిఘట్టం, నర్సీపట్నం టౌన్ ఓటర్లు టీడీపీ పార్టీకి ఓటువేసి మెజారిటీ తీసుకొచ్చారన్నారు. నర్సీపట్నం టీడీపీకి కంచుకోట అని మరల పట్టణ ప్రజలు నిరూపించారన్నారు. 28 మంది కౌన్సిలర్ అభ్యర్థులలో టీడీపీ 12 మంది కౌన్సిలర్లతో వైసీపీకి గట్టి పోటీ ఇచ్చిందన్నారు. 12 మంది కౌన్సిలర్లతో నర్సీపట్నంలో ఉన్న సమస్యల పరిష్కారం అయ్యే విధంగా నిత్యం పోరాటం చేస్తామన్నారు. పట్టణంలో 14 వ ఆర్థిక సంఘం నిధులతో మంజూరై నిలిచిపోయిన పనులు నూతన కౌన్సిల్ కి సత్తా ఉంటే....అన్నా కేంటీన్ ప్రారంభం చేయాలని డిమాండ్ చేశారు.ఇంటింటికీ కుళాయిలు,142 కోట్ల తో మంచినీటి పథకం,ట్యాంక్ బండ్, బీసీ,మైనారిటీ కల్యాణ మండపాలు, ఉత్తరవహిని లోని కల్యాణ మండపం,సీసీ రోడ్లు,జోగునాధుని పాలెం వద్ద భారీ నీటి ప్రాజెక్ట్,ఇండోర్ స్టేడియం, పట్టణ సుందరికరణ ఇలా చాలా పనులు ఆగిపోయాయి వాటన్నిటినీ పూర్తిచేయ్యాలంటూ కోరారు.

# అనంతగిరి పంచాయతీని అభివృద్ధి లో నడిపిస్తాను

## : రూతు సర్పంచ్



అనంతగిరి : పంచాయతీ సర్పంచ్ గా గెలిచిన రూతు నకు, గ్రామ ప్రజలు మరియు వార్డు మెంబర్లు ఘనంగా సన్మానించడం జరిగింది సర్పంచ్ రూతు, మాట్లాడుతూ అనంతగిరి పంచాయతీలో చాలా గ్రామాలకు రహదారి సౌకర్యం మరియు త్రాగునీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యం లేని కారణంగా కొత్తగా ఎన్నికైన నాకు బాధ్యత ఇంకా పెరిగింది నేను ప్రజలకు ఇప్పటికీ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను తీర్చడానికి కృషి చేస్తాను మా పంచాయతీలో ప్రతి గ్రామమునకు రహదారి సౌకర్యం మంచినీటి సౌకర్యం కల్పిస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో టోకురు, సర్పంచ్ ,మొసియా మాట్లాడుతూ నాగులు,రూతు భర్త, కష్టపడి పైకి వచ్చారని , ఎప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వాటిని పరిష్కారం కృషిచేసేవారని ఈరోజు ఆయన భార్యను సర్పంచిగా గెలిపించడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం

## - సర్పంచ్ శ్యామ్ సుందర్

పాడేరు : ఎన్నికల్లో ప్రజలకు హామీలు గుప్పించి, ఇచ్చిన మాట నెరవేర్చడానికి ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు అడ్డుమాండ సర్పంచు శ్యామ్ సుందర్..హుకుంపేట మండలం అడ్డుమాండ పంచాయతి పరిధిలో సన్యాసమ్మ పాలెం గ్రామంలో 11 లక్షల వ్యయంతో 320 మీటర్లు సిసి రోడ్డు పనులను అడ్డుమాండ సర్పంచు గుమ్మ శ్యామ్ సుందర్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతి పరిధిలో ఎన్నికల్లో ప్రజల కోసం ఇచ్చిన హామీలను పక్కగా అమలు చేస్తామన్నారు.

సన్యాసమ్మ పాలెం గ్రామంలో వెలసివున్న పాండవుల ఆలయంలోకి వేళ్ళు మార్గంలో రోడ్డు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు గతం ఉండేదని, ప్రస్తుతం తాను సర్పంచు పదవి బాధ్యతలు స్వీకరించిన తరువాత మొట్ట మొదటిగా పాండవులు ఆలయ మార్గానికి సి సి రోడ్డు సౌకర్యం కల్పించడం నా అదృష్టంగా భావిస్తున్నారు.

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం,రాష్ట్ర. ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ సారధ్యంలో అడ్డుమండ పంచాయతి అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించటానికి, నిరంతరం ప్రజా సేవకు కృషి చేస్తామన్నారు.

# అనంతగిరి, జడ్పిటిసి, ఎంపీటీసీ గెలుపే లక్ష్యం

## వైసీపీ యువజన విభాగం రాష్ట్రా కార్యదర్శి చెట్టి వినయ్

అనంతగిరి : జడ్పిటిసి, ఎంపీటీసీలు గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని, వైసీపీ యువజన విభాగం రాష్ట్రా కార్యదర్శి చెట్టి వినయ్ అన్నారు. మండల కేంద్రంలోని వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నూతన సర్పంచ్ లు, ఎంపీటీసీ అభ్యర్థులుతో రివ్యూ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వినయ్ మాట్లాడుతూ... స్థానిక, మున్సిపాలిటీ, కార్పొరేషన్ లో ప్రజలు టీడీపీ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి, వైసీపీ ప్రభుత్వనికి పట్టం కట్టారన్నారు. అదేవిదంగా జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుపుకు మనమందరం కష్టపడాలని సూచించారు. పార్టీ పథకాలలే మన గెలుపు కు మొదటి మెట్టు అన్నారు. గతంతో పోల్చుకొంటే సంక్షేమం పాలన నేడు రాష్ట్రా లో సాగుతోందన్నారు. రాష్ట్రా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల మన్నాలను పొందుతున్నారని, చరిత్ర తిరగరాసే విదంగా పాలన సాగుతోందని, ప్రజలు దివేనతో ప్రభుత్వం రావడం ఖాయం అన్నారు. పార్టీలోని నాయకులు, కార్యకర్తలు ఒకే తాటిపై నడవాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి ఆనంద్, జడ్పీటిసి అభ్యర్థి స్వామి, మాజీ జడ్పిటిసి గంగన్నదొర, మధుసూదన్, కొర్ర సూరినారాయన, దానియేలు, ఎంపీటీసీ అభ్యర్థులు మితుల, నిలవేణి, బీమాల, జయశ్రీ, సర్పంచ్ లు అప్పారావు, సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు..

## ఈనెల 25 లోపు జగనన్న వసతి దీవెన దరఖాస్తులు రెన్యువల్ చేయించండి

### పలు హాస్టళ్లను ఆకస్మిక తనిఖీ చేసిన బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కే రాజేశ్వరి





నర్సీపట్నం : ఈనెల 25 లోపు జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన దరఖాస్తులను రెన్యువల్ చేయించాలని అదేవిధంగా మొదటి ఏడాది ఫ్రెషర్స్ కి సంబంధించి 27వ తేదీ లోపు దరఖాస్తులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కే రాజేశ్వరి వార్డెన్లు ను ఆదేశించారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని పలు హాస్టళ్లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేములపూడి లోని బాలికల వసతి, ఇంటిగ్రేటెడ్ వసతి గృహం, నాతవరం తదితర హాస్టళ్లను తనిఖీ చేసిన ఆమె విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ ...... కరోని పై జాగ్రత్తలు ఇంకా కొనసాగించాలని సూచించారు. సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని, ఆరోగ్యం ఎలా ఉంది అని, విద్యపై పలు సూచనలు చేశారు. అనంతరం వార్డెన్ లతో సమావేశం ఏర్పాటు చేశారు. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పై ప్రత్యేకంగా కళాశాలలకు వెళ్లి నిర్ణీత సమయాల్లో దరఖాస్తులను ఆన్లైన్ చేయించే విషయంలో నిర్లక్ష్యం వహించారని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ బిసి సంక్షేమ వసతి గృహాలు అధికారి మీగడ నరసింహులు పలువురు వార్డెన్లు పాల్గొన్నారు.

# ఇచ్ఛాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా పిలక రాజ్యలక్ష్మి

## - వైస్ చైర్ పర్సన్ గా ఉలాల భారతి దివ్య ఎన్నిక





శ్రీకాకుళం: ఇచ్ఛాపురం మున్సిపాలిటీ నూతన చైర్ పర్సన్ లను నూతన కౌన్సిల్ సభ్యులు ఎన్నుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో శ్రీకాకుళం ఆర్డీఓ ఐ.కిషోర్ ఎన్నికల పర్యవేక్షణ అధికారి గా వ్యవహరించారు. ముందుగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు అందరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహించారు. 23మంది కౌన్సిలర్లు కాగా 15 మంది వైసిపి కౌన్సిలర్లు, ఆరుగురు టిడిపి కౌన్సిలర్లు, ఇండిపెండెంట్ కౌన్సిలర్ లుగా ఇద్దరు ఎంపికయ్యారు . టిడిపి కౌన్సిలర్లలో ఐదో వార్డ్ కౌన్సిలర్ ఈ సమావేశానికి హాజరు కాలేదు. వైసీపీ కౌన్సిలర్లు చైర్ పర్సన్ గా పిలక రాజ్యలక్ష్మి ని ప్రతిపాదించగా, 15 మంది వైసీపీ కౌన్సిలర్లు, ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా ఆమెకి మద్దతుగా చేతులెత్తి తమ ఓటును వినియోగించుకున్నారు. వైసీపీ తరపున వైస్ చైర్ పర్సన్ అభ్యర్థినిగా ఉలాల భారతీ దివ్య పేరును వైసిపి కౌన్సిలర్లు ప్రతిపాదించగా 15 మంది వైసీపీ కౌన్సిలర్లు, ఇద్దరు ఇండిపెండెంట్లు చేతులెత్తి తమ మద్దతును తెలియజేశారు.

చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ గా రాజ్యలక్ష్మి, భారతి దివ్య ఎన్నికయ్యారు. అధికారులు వారికి పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశానికి ఎక్స్ అఫిషియో హెూదాలో నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ హాజరయ్యారు. వైసిపి విప్ గా డిసిఎంఎస్ చైర్మన్ పిరియా సాయిరాజ్ హాజరయ్యారు.నూతన చైర్ పర్సన్ , వైస్ చైర్ పర్సన్ ఎన్నిక సందర్భంగా డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ ఇచ్ఛాపురం వచ్చారు. నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లను అభినందించారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీ ని అభివృద్ధి పదంలో నడిపించాలని ఆకాంక్షలు వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం కృష్ణదాస్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభంజనంతో 73 మున్సిపాలిటీలు,11 కార్పొరేషన్లు గెలుచుకున్నామని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పాలన కు ఈ గెలుపు నిదర్శనమని అన్నారు. ఇటీవలే 80 శాతం పైగా పంచాయతీలు గెలుచుకున్నామన్నారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో అందరూ మంచి వారైన కౌన్సిలర్లను ప్రజలు ఎన్నుకున్నారని, వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని, ఇచ్ఛాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి తనతో పాటు, స్పీకర్, అందరి మంత్రుల, స్థానిక నేతల సహకారం ఉంటుందని, ఇచ్ఛాపురం మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పిరియా సాయిరాజ్, మాజీ ఎమ్మెల్యేలు , నర్తు రామారావు, నర్తు నరేంద్ర, శ్యాం ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చైర్ పర్సన్ గా గుడిబండ ఆదిలక్ష్మి

# వైస్ చైర్మన్ గా గొలుసు నరసింహమూర్తి

## సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించిన ప్రిసైడింగ్ అధికారి ఎన్ మౌర్య...







నర్సీపట్నం : గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికలలో గెలుపొందిన సభ్యుల చేత సబ్ కలెక్టర్ మరియూ ప్రిసైడింగ్ అధికారి ఎన్ మౌర్య ప్రమాణ స్వీకారం చేయించారు.

వైయస్సార్ సిపి కి చెందిన 17 వ వార్డు కౌన్సిలర్ ఆదిలక్ష్మి గుడిబండ చైర్పర్సన్ గాను, ఐదవ వార్డు కు చెందిన కౌన్సిలర్ గొలుసు నరసింహమూర్తి వైస్ చైర్మన్ గా ఎన్నికైనట్లు ప్రకటించి వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం మొదటిగా నూతనం గా ఎంపికైన వార్డు సభ్యులతో ప్రిసైడింగ్ అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు.

అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక చేపట్టారు. చైర్మన్ పదవికి 19 వ వార్డు కౌన్సిలర్ బయపురెడ్డి చిన బాబు ప్రతిపాదించగా, నాలుగో వార్డు కౌన్సిలర్ దాడి కృష్ణవేణి బలపరిచారు. వైస్ చైర్మన్ పదవికి 13 వ వార్డు కౌన్సిలర్ తమరాన అప్పలనాయుడు ప్రతిపాదించగా, 16 వ వార్డు కౌన్సిలర్ వీరమాచనేని జగదీశ్వరి బలపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ కనకారావు హాజరయ్యారు.


## PUBLIC NOTICE

This is to inform the general public that one of my client who is the original owner of the achedule mentioned property having acquired the through a registered will vide doc no.54/2003 and is in possession and enjoyment of the same. It is to inform the public that while travelling from sector-3 of MVP Colony, Visakhapatnam, my client has lost the original sale deed bearing no.1561/1984 and could not trace it out in spite of his best efforts. That my client intends to get necessary mutations done in the revenue records basing on the certified extract of the above referred document. It anyone has any objection whatsoever regarding the said acts, the same may be intimated to the under signed in writing with all relevant documents, within 7 days from the date of this publication else my client will proceed with the said mutation in the revenue records, and my client will not be responsible for any future claims.

**SCHEDULE**

All that part and parcel of the land measuring an extent of Ac.2.40 cents in S.No.350/5, 247/1, Patta No.297, behind the pond, Railway station ward, Anakapalle Village, Visakhapatnam District and is **bounded as follows: East:** Cart way, **South:** Land of Boddeda Appala Naidu, **West:** Land of Dadi Appala Naidu, **North:** Land in Saragadam Suryanarayana.

**V.Chandra Sekhar, Advocate**
**S-3, Ramteja Enclave, Sector-4, M.V.P. Colony, Visakhapatnam, Cell : 98483 13236**

విద్యాధికురాలు, స్థానికురాలు గోలగాని హరివెంకటకుమారి

# విశాఖ మేయర్ కావడం ఆనందదాయకం

## - వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పలనాయుడు



విశాఖపట్నం : విద్యాధికురాలు,స్థానికురాలు,ఉత్తమ గృహిణి గోలగాని హరివెంకటకుమారి ని విశాఖ మేయర్ గా ఎంపిక చెయ్యడం ఆనందదాయకమని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పలనాయుడు అన్నారు.మేయర్ గా ప్రమాణ స్వీకారం చేసిన గోలగాని హరి వెంకట కుమారి ని పుష్పగుచ్చం తో సత్కరించి అభినందనలు తెలియచేసిన అనంతరం అప్పల నాయుడు మాట్లాడుతూ తాను ఎన్నికల పరిశీలకునిగా,మేనేజింగ్ కమిటీ సభ్యునిగా వ్యవహరించిన నియోజక వర్గంలోని వార్డ్ నుంచి అత్యధిక మెజారిటీ తో గెలుపొందిన గోలగాని మేయర్ కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.గోలగాని శ్రీనివాసరావు,హరివెంకటకుమారి లు వైసీపీ ప్రారంభం నుంచి జగన్ వెంట నడిచారని గుర్తుచేశారు.మేయర్ పదవిని సమర్ధవంతంగా నడిపే సత్తా ఆమెకు ఉందని కొనియాడారు.ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయాలమేరకు విజయసాయి రెడ్డి సారథ్యంలో ఘనవిజయం సాధించామని గర్వంగా చెప్పారు.తూర్పు నియోజక వర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల ఆలోచనలకు అనుగుణంగా నాయకులు,కార్యకర్తలు ఐకమత్యంగా పనిచేసి విజయంలో పాలుపంచుకున్నారన్నారు. బీ.సీ లకు రాజ్యాధికారంలో స్తానం కల్పించిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదే అని కొనియాడారు.అనంతరం మేయర్ దంపతులతో పాటు .సింహాచలం అప్పన్న దర్శనానికి వెళ్లారు. ఆలయ పురోహితులు శాస్త్రోక్రంగా మేయర్ దంపతులకు స్వామి దర్శనం చేయించి విశేష పూజలు చేసారు.అనంతరం వేద మంత్రాలతో ఆశీర్వదించారు.మేయర్ వెంట అధికారులు,కార్యకర్తలు,నాయకులు పాల్గొని స్వామి పూజలో పాల్గొన్నారు.బొడ్డు అప్పలనాయడు మేయర్ దంపతుల వెంట ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# దీదీది 'ఆట'.. మాది 'అభివృద్ధి'


## టీఎంసీకి కొత్త అర్థం చెప్పిన ప్రధాని మోదీ

కోల్‌కతా : అసెంబ్లీ ఎన్నికలు దగ్గరప డుతున్న వేళ పశ్చిమ బెంగాల్‌లో ప్రచారం రోజురోజుకీ వేడెక్కుతోంది. ఇక్కడ అధికార పగ్గాలు చేజిక్కించుకోవాలని పట్టుద లగా ఉన్న భాజపా.. ప్రచారంలో వేగం పెంచింది. ఈ నేపథ్యంలో గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ రాష్ట్రంలో పర్యటించారు.

పురులియాలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రధాని.. సీఎం మమతా బెనర్జీపై విరుచుకు పడ్డారు. 'ఖేలా హొబె(ఆట మొదలైంది)' అని దీదీ పదే పదే చెబుతున్నారని, కానీ భాజపా మాత్రం వికాస్ హొబె(అభివృద్ధి మొదలైంది) అని అంటోందన్నారు. "ఖేలా హొబె అని దీదీ చెబుతున్నారు.. కానీ చాక్రీ హొబె(ఉద్యోగాలు మొదల య్యాయి) అని భాజపా చెబుతోంది. వికాస్(అభివృద్ధి) హొబె, శిక్ష(విద్య) హొబె.. అని మేం అంటున్నాం. ఖేలా శేష్ హొబె, వికాస్ ఆరంభ్ హొబె(ఆటకు ముగింపు మొదలైంది. అభివృద్ధికి ఆరంభం మొదలైంది)" అని మోదీ నినదించడంతో సభ అంతా చప్పట్లతో మార్మోగింది.

టీఎంసీ అంటే..

ఈ సందర్భంగా అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీపై మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. టీఎంసీ అంటే ట్రాన్స్‌ఫర్ మై కమిషన్ పార్టీ అని పార్టీ ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వ హయాంలో కట్ మనీ(కమిషన్) లేనిదే ఏ పని



జరగదని ఆరోపించారు. కానీ, భాజపా మాత్రం డీబీటీ(డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) విధానాన్నే విశ్వసిస్తుందని తెలిపారు. ప్రజలకు ప్రయోజనాలను నేరుగా అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

"దీదీ మాపై ఎప్పుడూ విసుగు చూపిస్తూనే ఉంటారు. కానీ, మా వరకు, కోట్లాది మంది భారత పుత్రికల్లాగే దీదీ కూడా కుమార్తె లాంటిది. ఆమె అంటే మాకు ఎప్పటికీ గౌరవమే. అందుకే ఆమెకు గాయమైనప్పుడు మేం ఆందోళన చెందాం. ఆమె కాలి గాయం నుంచి త్వరగా కోలుకోవాలని నేను ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా"- మోదీ

# టీమిండియా ప్రాక్టీస్ కోసం బీసీసీఐ మాస్టర్ ప్లాన్

ముంబై: ఈ ఏడాది చివర్లో జరుగబోయే టీ20 ప్రపంచకప్‌కు ముందు టీమిండియా లక్కీ ఛాన్స్ కొట్టేసింది. ప్రపంచకప్‌కు ముందు భారత జట్టు టీ20 ఫార్మాట్‌కు అలవాటు పడాలన్న ఉద్దేశంతో ఈ ఏడాది అక్టోబర్‌లో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌లతో టీ20 సిరీస్‌లు నిర్వహించాలని బీసీసీఐ భావిస్తోంది. దీనికి సంబంధించి ఆయా దేశాల క్రికెట్ బోర్డులతో విధివిధానాలను రూపొందించనున్నట్లు ఓ బీసీసీఐ అధికారి వెల్లడించారు. కాగా, కరోనా కారణంగా గతేడాది మార్చిలో భారత్, దక్షిణాఫ్రికాల మధ్య జరగాల్సిన సిరీస్ అర్థంతరంగా రద్దయిన నేపథ్యంలో భారత్‌కు ఈ అవకాశం లభించనున్నట్లు టీమిండియా మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

కాగా, ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం ఇంగ్లండ్‌తో సిరీస్ ముగిసిన తర్వాత ప్రపంచకప్ వరకు టీమిండియాకు టీ20 సిరీస్‌లు లేవు. ఇంగ్లండ్‌తో సిరీస్ అయిపోయిన వెంటనే ఐపీఎల్, ఆతర్వాత ఇంగ్లండ్ పర్యటనలో టెస్ట్ మ్యాచ్‌లు, అనంతరం సెప్టెంబర్‌లో ఆసియా కప్‌లో వన్డే మ్యాచ్‌లు.. ఇలా అన్నీ ఇతర ఫార్మాట్ సిరీస్‌లనే టీమిండియా ఆడనుంది. దీంతో జట్టు సభ్యులు టీ20 ఫార్మాట్‌కు అలవాటుపడాలన్న ఉద్దేశంతో బీసీసీఐ మాస్టర్ ప్లాన్‌ను రూపొందించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం టీమిండియా ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆడుతుంది. ఇప్పటివరకున్న షెడ్యూల్ ప్రకారమైతే జట్టుగా ప్రపంచకప్‌కు ముందు టీమిండియాకు ఇదే ఆఖరి టీ20 సిరీస్.

# రైతు భరోసా కేంద్రాలు కీలకంగా పని చేయాలి: సీఎం జగన్



అమరావతి: 2020-21 ఖరీఫ్ సన్నద్ధతపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతు భరోసా కేంద్రాలు రైతులకు విత్తనం నాటినప్పటి నుంచి పంట చేతికొచ్చేదాక వారిని నడిపించాలని కోరారు. రైతులకు అన్నిరకాల అవసరాలు తీర్చేలా రైతు భరోసా కేంద్రాలు పనిచేయాలని అన్నారు. వీటిల్లో విత్తనాలు, ఎరువులు, పురుగుల నివారణ మందులను రైతులకు అందుబాటులో ఉంచాలని కోరారు. రైతులు ఎలాంటి ఆర్డర్ ఇచ్చినా 48 నుంచి 72 గంటలలో వారికి చేరాలని చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధరలపై డిస్‌ప్లే పోస్టర్‌లను ఏర్పాటు చేయాలన్నారు. రైతులు ధాన్యం తక్కువ ధరకు అమ్మే పరిస్థితి రాకూడదని అన్నారు. ఒక వేళ రైతులకు గిట్టుబాటు విషయంలో ఎదైనా ఇబ్బంది తలెత్తితే స్థానిక మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకొవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి సందేహం ఉన్నా 155251 టోల్‌ఫ్రీ నెంబర్‌కి సంప్రదించాలని అన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఇంటర్నేట్ సదుపాలయం ఉండాలని తెలిపారు. ప్రతి గ్రామానికి పంటల ప్రణాళిక తయారు చేయాలన్నారు.

# బోర్ల నిర్మాణంలో జాగ్రత్తలు పాటించాలి

## - సంచాలకులు ఎ. వరప్రసాదరావు-




శ్రీకాకుళం : భూగర్భ జల మరియు జలగణన శాఖ స్వర్ణోత్సవంలో భాగంగా రైతులు, ప్రజలు బోర్ల నిర్మాణంలో తగు జాగ్రత్తలు పాటించాలని ఆ శాఖ సంచాలకులు ఏ.వరప్రసాదరావు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసారు. భూగర్భ జల శాఖ స్వర్ణోత్సవాల సందర్భంగా ఈ నెల 16 నుండి 22 వరకు భూగర్భజలాలపై అవగాహనా వారోత్సవాలు నిర్వహిస్తున్న సంగతి విదితమే. అందులో భాగంగా గురువారం బోర్ల నిర్మాణంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. బోర్లలో త్రవ్వకపు బోర్లు, బోరు బావులు అని రెండు రకాల బోర్లు ఉంటాయన్నారు. భూమి పై పొరల్లో నిక్షిప్తమైన భూగర్భ జలాన్ని వెలికి తీయడానికి చేసే నిర్మాణాలను బావులంటారని, బోర్వెల్స్ రావటంతో త్రవ్వకవు బావులు క్రమంగా కనుమరుగవుతున్నా యని చెప్పారు. అలాగే కాస్తంత లోతైన భూపొరల్లో నిక్షిప్తమైన నీటిని వెలికి తీయడానికి నిర్మించే బావులనే బోరుబావులంటారని, సాధారణంగా గట్టి రాతిపొరల్లో వున్న నీటిని వెలికి తీయడానికి ఈ బోరుబావులను నిర్మిస్తారని చెప్పారు. సాధారణంగా మంచినీటి కోసం 4 అంగుళాల వ్యాసంతోను, సాగునీటి కోసం 6 అంగుళాల వ్యాసంతోను వీటి నిర్మాణం చేస్తారని, ఈ బోర్లు అయా రాతిపొరలను బట్టి 60 నుండి 120 మీ. లోతు వరకు నిర్మిస్తారని తెలిపారు. పైన వుండే మెతక పొరలను బట్టి 40 నుండి 80 అడుగుల కేసింగు పైపు వేయాల్సి ఉంటుందని, బోరు నిర్మాణానికి 5 నుండి 8 గంటల సమయం పడుతుందని అన్నారు. వీటి ద్వారా గంటకు 4,000 నుండి 15, 000 లీటర్ల నీరు లభ్యమవుతుందని తెలిపారు. రైతులు లేదా ప్రజలు బావి, బోరు నిర్మించుకునే ముందు జియాలజిస్ట్ సలహా తీసుకోవడం మంచిదని, నల్లరేగడి ప్రాంతంలో వృత్తాకారపు బావులు నిర్మిస్తే ఒడ్డు త్వరగా విరిగిపడిపోదని ఆయన సూచించారు. బావికి స్టీనింగు కట్టాలని, తద్వారా పశువులు ప్రమాదవశాత్తు బావిలో పడిపోకుండా ఉంటుందని ఆయన సూచించారు.అలాగే సందులు, పగుళ్ళు ఉన్న రాయి వస్తే బావి అడుగున బోరు వేసుకోవాలని, బోరు చేసేటప్పుడు తేమ లేకుండా పొడరు లాంటి దుమ్ము వస్తుంటే డ్రిల్లింగు నిలిపివేయాలని పేర్కొన్నారు.బోరులో నీరు పడిన తరువాత లోతు వెళ్ళే కొలది నీరు పెరుగుతుందో లేదో గమనించాలని, లోతుతో పాటు నీరు పెరగకపోతే ఎక్కువ లోతు డ్రిల్లింగు చేయటం అనవసరం అని అన్నారు. బోరు వేసేటప్పుడు వంకర లేకుండా నిట్టనిలువుగా వేసేలా జాగ్రత్త వహించాలని, బోరు సైజు కూడా పైనుండి క్రింది వరకు సమానంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అలా కానిపక్షంలో బోరులోనికి మోటారు, పైపులు అమర్చటం కష్టమవుతుందని, బోరు నిర్మించేటప్పుడు లోపలి రాయిలో పగుళ్ళుండి నీటితోపాటు పెద్ద పెద్ద రాయి ముక్కలు బయటకు వస్తుంటే బోరు ఇంకా లోతు వేయించాల్సి ఉంటుందని చెప్పారు. ఇనుప గొట్టాలు చెడిపోతున్న ప్రాంతాలలో పి. వి. సి. కేసింగు పైపు వేసుకోవాలని, మెత్తని రాతిపొర ఉన్నంతవరకు కేసింగ్ పైపు దించుకోవాలని, కేసింగు పైపు దించవలసిన లోతు వరకు ఎక్కువ వ్యాసంతో బోరు నిర్మించాలని అన్నారు. డ్రిల్లింగు చేసే సమయంలో ఎంత పరిమాణంలో నీరు వస్తుందో తెలుసుకోవాలని, ఈ విధంగా లోతుతో పాటు నీరు పెరుగుతుందా లేదా గమనించి బోరు లోతు పెంచాలా వద్దా అనేది నిర్ధారించుకోవాలని స్పష్టం చేశారు. బోరు డ్రిల్లింగు అయ్యాక రెండు గంటలు బోరు శుభ్ర పరచేందుకు ప్లషింగ్ చేయించాలని ఆయన తెలిపారు. ఒక ప్రాంతంలో బోరు పడుతుందా లేదా అనేది అనేక అంశాల మీద ఆధారపడి వుంటుందని,. బోర్వెల్ పడుతుందా లేదా అని పరిశీలించే భూగర్భజల శాస్త్రజ్ఞులు ద్వారా ఒక ప్రాంతం లేదా పొలంలో క్షుణ్ణంగా పరిశోధన చేసిన తదుపరి మాత్రమే బావులను నిర్మించుకోవడం మంచిదని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

# తెదేపా గూటికి అధిక సంఖ్యలో వాలసి మరియు లుంగపర్తి పంచాయతీ వైసీపీ నాయకులు




అనంతగిరి : స్థానిక ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి వలసలు మొదలవుతున్నాయి. అన్ని పార్టీలు ఎన్నికలకు సమయతమవుతున్న వేళ పలువురు వైసీపీ నేతలు తెదేపాకు వరుస కడుతున్నారు. ఈరోజు మాజీ మంత్రి కిడారీ శ్రావణ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో అనంతగిరి మండలం వాలసి మరియు లుంగపర్తి పంచాయతి వైఎస్సార్సీపీ వార్డు సభ్యులు నాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకుని వెళ్లి వాటిని ఓటుబ్యాంక్ గా మలచుకోవాలని సూచించారు. తెదేపా తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వైఎస్ఆర్సీపీ నాయకులకు పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరిలో వాలసీ పంచాయతీ వార్డు సభ్యులు రామ్మూర్తి, లచ్చన్న లుంగపర్థి పంచాయతీ వార్డు సభ్యులు దేముడు, రాములు అలాగే మాజీ వైస్ ప్రెసిడెంట్ వాలాసి పండన్న వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు గంగులు చందర్ రాములు చిన్నయ్య గాసన్న అప్పన్న తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ తో పాటు అనంతగిరి మండల అధ్యక్షుడు బుజ్జి బాబు అరకు పార్లమెంట్ కార్యదర్శి సుందర రావు బకురు సర్పంచ్ వెంకట రమణ రాజు అండిభా సర్పంచ్ సత్యనారాయణ. జి.సి.సి చైర్మన్ శెట్టి లక్ష్మణుడు. కుముడ మాజీ సర్పంచ్ కూడా వెంకటరావు. మురళి. సాగర్. తదితర తెదేపా నేతలు పాల్గొన్నారు.

# పెద్దాపురం మున్సిపల్ చైర్ పర్సన్ గా బొడ్డు తులసి మంగతాయారు







పెద్దాపురం :పెద్దాపురం మున్సిపల్ చైర్ పర్సన్ గా బొడ్డు తులసి మంగతాయారు, మున్సిపల్ వైస్ చైర్మన్ గా నెక్కంటి సాయి ప్రసాద్ ఎన్నిక కాబడ్డారని, జిల్లా జాయింట్ కలెక్టర్( సంక్షేమం) మరియు ఎన్నికల అధికారి కీర్తి చేకూరి తెలిపారు.

గురువారం పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంమందిరంలో ఉదయం 11గంటలకు పట్టణంలోని 29 మంది వార్డు కౌన్సిల్ అభ్యర్థులతో ప్రమాణ స్వీకారం, అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నికల అధికారిణి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ కీర్తి చెకూరి ఆధ్వర్యంలో జరిగింది ముందుగా ఎన్నికల అధికారిని పట్టణంలోని 29 మంది వార్డు కౌన్సిలర్ తో ప్రమాణ స్వీకరణ చేయించారు, అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నిక నిర్వహించారు. చైర్మన్ అభ్యర్థిగా 15 వ వార్డు కౌన్సిలర్ బొడ్డు తులసి మంగతాయారు పేరును ఏడవ వార్డు కౌన్సిలర్ విజ్ఞపు రాజశేఖరం ప్రతిపాదించగా ,10వ వార్డు కౌన్సిలర్ త్సలికి సత్య భాస్కర రావు బలపరిచారు.

అలాగే వైస్ చైర్మన్ పదవికి 8వ వార్డు కౌన్సిలర్ నెక్కంటి సాయి ప్రసాద్ పేరును ఒకటో వార్డు కౌన్సిలర్ ఆరేళ్ల వీర రాఘవులు ప్రతిపాదించగా, 5 వార్డు కౌన్సిలర్ విడ దాసరి నాగేంద్ర బలపరచడం జరిగింది . రిటర్నింగ్ అధికారిని కొంత సమయం కేటాయించగా , ఎవరు వేరే వ్యక్తిని ప్రతిపాదించ పోవడంతో రిటర్నింగ్ అధికారి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా బొడ్డు తులసి మంగతాయారు వైస్ చైర్మన్ గా నెక్కంటి సాయి ప్రసాద్ పేర్లను ధృవీకరిస్తూ సమావేశంలో ప్రకటించడం జరిగింది అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్లకు ఎన్నికల అధికారిని ,జాయింట్ కలెక్టర్ ఇరువురికి ధృవీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ , వైస్ చైర్మన్ కు జాయింట్ కలెక్టర్ పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు అలాగే 29వార్డులు కౌన్సిలర్లకు జాయింట్ కలెక్టర్ అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మరియు అసిస్టెంట్ అధారిటీ ఎన్నికల అధికారి జి. సురేంద్ర . మున్సిపల్ డి ఈ ఆదినారాయణ రావులు పాల్గొన్నారు.

# ఇక స్కాటెగ్జిట్...?

బ్రెగ్జిట్ ప్రకంపనలు సద్దుమణగడం ప్రారంభం కాకముందే బ్రిటన్ పలు విధాలుగా రాజకీయ సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తోంది. పర్యవసానాలు బ్రిటన్ సరిహద్దులను దాటి, ఐరోపా ఖండం అంతటికీ వ్యాపిస్తాయేమోననే ఆందో ళన సైతం వ్యక్తమౌతోంది. ఈయూ సభ్యత్వంపై మరోమారు ప్రజాభిప్రాయసేక రణ జరపాలనే ఒత్తిడి పెరుగుతుండగా, స్కాట్లాండ్ ప్రథమ మంత్రి నికోలా స్టర్జన్ బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యాన్ని కోరుతూ మరోమారు ప్రజాభిప్రాయసేకరణ జరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ప్రకటించారు. స్కాటెగ్జిట్‌కు అనుకూలంగా స్కాట్లు మొగ్గుతున్నారు. ఈయూ నుంచి బ్రిటన్ తప్పుకున్నా స్కాట్లాండ్ మాత్రం కొనసాగడానికి తగు ఏర్పాట్లు చేయాలనే తన వాదనను అది లగ్జెంబర్గ్‌లో జరిగిన ఈయూ కౌన్సిల్ సమావేశానికి విన్నవించింది. బ్రిటన్‌లో స్వయంప్రతిపత్తి కలిగిన భాగంగా ఉన్న స్కాట్లాండ్‌కు విడిగా ఈయూలో సభ్యత్వాన్ని కొనసాగించడం సాధ్యం కాదనే చెప్పాలి.


ఇంగ్లిష్ వారి ఆధిపత్యం పట్ల స్కాటిష్ ప్రజలకున్న అసం తృప్తికి శతాబ్దాల చరిత్ర ఉంది. ఆ జాతీయ ఆకాంక్షల ఆధారంగానే స్టర్జన్ నేతృ త్వంలోని స్కాటిష్ నేషనలిస్ట్ పార్టీ బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యాన్ని చాలా కాలంగా డిమాండు చేస్తోంది. 2014లో స్కాట్లాండ్ స్వాతంత్ర్యం కోసం నిర్వహించిన ప్రజాభిప్రాయసేకరణలో 55 శాతం బ్రిటన్‌లో భాగంగా ఉండాలని కోరుకున్నారు. బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యం అంటే ఈయూలో సభ్యత్వాన్ని కోల్పోవడమనే వాదన ఆనాడు ఐక్యతావాదుల ప్రధాన అస్త్రం అయింది. బ్రిటన్ పౌరులుగా కంటే ఈయూ పౌరులుగా తమ అస్తిత్వానికి ఎక్కువ విలువనిచ్చే స్కాట్లు ఈయూ సభ్యత్వాన్ని కోల్పోవాల్సి వస్తుందనే ఐక్యతావాదుల వైపు మొగ్గు చూపారు. అలాగే బ్రెగ్జిట్ ఓటింగ్‌లో కూడా ఈయూ సభ్యత్వానికి అనుకూలంగా వారు 62 శాతం మద్దతు పలికారు. ఈ నేపథ్యంలోనే స్టర్జన్ ఏది ఏమైనా స్కాట్లాండ్ ఈయూలో సభ్యత్వాన్ని కొనసాగిస్తుందని, స్వాతంత్ర్యం కోసం మరోమారు ప్రజాభిప్రాయసేకరణకు వెళ తామని ప్రకటిస్తున్నారు. ఈయూ అధ్యక్షుడు మార్టిన్ షుల్జ్‌తో సైతం చర్చిస్తున్నారు.

2014 స్కాట్లాండ్ ప్రజాభిప్రాయ సేకరణలో ఈయూ మౌనం వహించింది. బ్రెగ్జిట్ తదుపరి కూడా అది అదే వైఖరిని అనుసరిస్తుందా అని చెప్పలేం. కానీ జర్మన్ చాన్సలర్ ఏంజెలా మర్కెల్ ముఖ్య మిత్రపక్షానికి చెందిన సీనియర్ సెనేటర్ గుంథర్ క్రిచ్‌బామ్ బ్రిటన్ నిష్క్రమించినా ఈయూ సభ్యత్వం 28గానే ఉంటుంది. స్కాట్లాండ్ స్వాతంత్ర్యం కోసం కొత్తగా ప్రజాభిప్రాయసేకరణను కోరుతుంది, అది ఎలాగూ నెగ్గుతుంది అని చేసిన వ్యాఖ్యలు బ్రెగ్జిట్ తదుపరి కొందరు ఈయూ ప్రముఖుల ఆలోచనా సరళిలో వచ్చిన మార్పును సూచిస్తుంది. ఇదిలా ఉండగా బ్రిటన్‌లోని మరో స్వయంప్రతిపత్తి ప్రాంతం ఉత్తర ఐర్లాండ్‌లో సైతం బ్రిటన్ నుంచి విడిపోయి, ఐర్లాండ్‌లో ఐక్యం కావాలనే డిమాండు ఊపందుకునే సూచనలు కనిపిస్తున్నాయి. బ్రెగ్జిట్ ఓటింగ్ లో స్కాట్లలాగే ఐరిష్ ప్రజలు కూడా ఈయూ సభ్యత్వానికి వ్యతిరేకంగా ఎక్కువగా ఓటు చేశారు. స్కాట్లలాగే, ఐరిష్ ప్రజలకు కూడా బ్రిటన్‌తో ఉన్న వైషమ్యాలు చారిత్రకమైనవి. ఉత్తర ఐర్లాండ్‌లోని ఐఆర్ఏ తిరుగుబాటు 1997కుగానీ సద్దుమణగ లేదు.

2014లో స్కాట్లాండ్ స్వాతంత్ర్యం ప్రజాభిప్రాయం తమ వంటి దేశాలలో వేర్పాటువాద ఉద్యమాలను ప్రోత్సహిస్తుందని స్పెయిన్ అప్పట్లో ఆందోళన వ్యక్తం చేసింది. బ్రెగ్జిట్ తదుపరి స్పెయిన్‌లోని కెటలోనియా స్వాతంత్ర్యం డిమాండు ఊపందుకుంటోంది. గత ఏడాది కెటలోనియన్ పార్టీలు నిర్వహించిన అనధికారిక ప్రజాభిప్రాయసేకరణలో 80 శాతం కెటలోనియన్లు స్వాతంత్ర్యం కోరారు. స్పెయిన్ నుంచి విడిపోయినా సంపన్న వంతమైన కెటలోనియాను ఈయూ వదులుకోదని స్వాతంత్ర్యవాదులవాదన. గ్రీస్, పోర్చుగల్, ఇటలీలలాగే స్పెయిన్ కూడా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉంది. 21 శాతం నిరుద్యోగంతో దారీతెన్నూ లేని స్థితిలో ఉంది. పైగా 1975లో ఫ్రాంకో మరణానంతర పరిస్థితికి మించిన తీవ్ర రాజకీయ ప్రతిష్టంభనలో కొట్టుమిట్టాడుతోంది.




# ఆరోగ్యం



## గుండెలో మంట, ఎసిడిటి నివారణకు మార్గాలు

ప్రస్తుత రోజుల్లో వయస్సుతో పనిలేకుండా హఠాత్తుగా వచ్చే అనారోగ్య సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. అందులో గుండెకు సంబంధించిన సమస్యలే అధికం. గుండెల్లో మంట అనేక కారణాల వలన కలుగవచ్చు ప్రాథమిక నిర్ధారణ అదనపు చిహ్నాలు, లక్షణాలమీద ఆధారపడి ఉంటుంది. గుండె మంట వలన వచ్చే చాతీ నొప్పి 'మండే' అనుభూతిని కలిగిఉంటుంది. బాగా వేయించిన ఆహారాలు అనేక సమస్యలు తెస్తాయి. వాటిలో గుండె మంట ఒకటి. తరచుగా వేపుడు ఆహారాలు తింటే ఛాతీలో కిందిభాగంలో మంట వస్తుంది. అది పొట్టకు కూడా వ్యాపిస్తుంది. దీనినే గుండెమంట అంటారు. గుండె మంట తరచుగా వస్తూంటే, సమస్యలు ఎక్కువవుతాయి. అటువంటి సమస్యలు రాకుండా వేపుడు ఆహారాలు తగ్గించి, ఉడికించిన ఆహారం తినాలి. ఇది సాధారణంగా రాత్రి భోజనం తరువాత వస్తూ వుంటుంది. ఈ మంట పడుకున్నప్పుడు కానీ, వంగినప్పుడు కానీ ఎక్కువవుతుంది. ఇది గర్భవతి మహిళలలో కూడా సాధారణంగా వస్తూంటుంది. ఇది ఆహారాన్ని ఎక్కువ మోతాదులో తీసుకోవడంవలన, లేదా కొన్ని మసాలాలు, అధిక క్రొవ్వు శాతం లేదా అధిక ఆమ్ల శాతం కల ప్రత్యేక ఆహారపదార్థాలను తీసుకోవడంవలన కూడా వస్తుంది. ఒకవేళ చాతీ నొప్పి గుండెల్లో మంటగా నిర్ధారించబడితే అపుడు దానిని నిర్ధారించుకోవడం కోసం మరి కొన్ని పరీక్షలకు వెళ్ళవలసి ఉంటుంది. గుండెల్లో మంట లేదా చాతీ నొప్పి తిన్నా లేదా త్రాగిన తరువాత మింగడానికి ఇబ్బంది పడుతూవుంటే ఇది ఆహార గొట్టపు అసౌకర్యాన్ని సూచిస్తుంది. పైరోసిస్ లేదా ఆమ్ల అజీర్ణం గా పిలువబడే గుండెలో మంట అనేది గుండెలో, ఛాతి ఎముకకి సరిగ్గా వెనుక లేదా ఎపిగాస్ట్రియంలో మండే అనుభూతి వంటిది. ఈ నొప్పి తరచుగా ఛాతిలో మొదలయి మెడ, గొంతు, లేదా దవడ వైపుకి ప్రాకుతుంది. గుండెల్లో మంట సాధారణంగా గ్యాస్ట్రిక్ ఆమ్ల చర్యలతో కలిసి ఉంటుంది, ఇది గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ వ్యాధి ప్రధాన లక్షణం. అలాగే ఇది ఇషేమిక్ గుండె జబ్బు యొక్క లక్షణం కూడా, అందుకే చివరకు చెప్పాలంటే గుండెల్లో మంట ఒక్కొక్కపుడు ప్రాథమికంగా తప్పుడు వ్యాధి నిర్ధారణకి కూడా దారితీస్తుంది. ఛాతీలో మంట పుడితే ఇది గుండెనొప్పి కావచ్చుననే సందేహాలతో సతమతమయ్యే వారూ ఎక్కువగానే ఉన్నారు. ఈ రెంటికీ తేడా తెలియక గాభరాతో ఇసిజి చేయించుకునే వారూ ఉన్నారు. ఈ బిజీలైఫ్‌లో ఒత్తిడి చాలా ఉంటోంది. దీనివల్ల వచ్చేదే ఛాతీలో మంట, గ్యాస్ట్రిక్ మరియు జీర్ణ వ్యవస్థ స్తంభింపచేస్తుంది. దీనికి సంబంధించి పూర్తిగా తెలిస్తే తగ్గించుకోవడం పెద్ద సమస్య కాదు. దీనికోసం కంగారుపడి డాక్టరు దగ్గరకు వెళ్లవలసిన అవసరం లేకుండా ఇంట్లోనే అందుబాటులో ఉండే వస్తువులతోనే ఛాతిలో మంటను తగ్గించుకోవచ్చు. ఉదాహరణకు కొబ్బరి నీళ్ళు ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరానికి ఉత్తేజాన్ని ఇస్తుంది. గుండె మంటను తగ్గిస్తుంది. జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. సాధారణంగా ఈ సమస్యలను నివారించడానికి బొప్పాయి, అరటి, అలోవెరా జ్యూస్, మరియు కొన్ని ఆర్గాన్స్ బాగా సహాయం చేస్తాయి. అలాగే క్యాల్షియం రిచ్ ఫుడ్స్ కూడా హార్ట్ బర్న్ తగ్గిస్తాయి. మరి హార్ట్ బర్నింగ్ ను తగ్గించే మరికొన్ని ఆహారాలను ఉపయోగించి చూడండి. అప్పటికీ తగ్గకపోతే డాక్టరును సంప్రదించండి.




**ఆరెంజ్:** మీరు తినేటటువంటి ఆహారంలో విటమిన్ సి అధికంగా ఉండేలా చూసుకోవాలి. అందుకు ఆరెంజ్, ఆపిల్స్, ద్రాక్ష, ఆప్రికాట్, లెమన్, రాస్ బెర్రీ మరియు స్ట్రాబెర్రీ అధికంగా తీసుకోవాలి. ఇవి హార్ట్ బర్నింగ్ ను తగ్గిస్తాయి. ఆరెంజ్ లో అసిటిక్ ఆమ్లం అధికంగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. దాంతో ఛాతీలో మంటను తగ్గిస్తుంది.




**సీఫుడ్స్:** సీఫుడ్స్ ముఖ్యంగా చేపల్లో టోరిన్ అధికంగా ఉండి గ్యాస్ట్రిక్ ఆమ్లాన్ని తగ్గిస్తుంది.



***సోంపు గింజలు:*** కప్పు నీటిలో సోంపుగింజలు వేసి ఉడికించి రాత్రంతా వాటిని అలాగే ఉంచి, తెల్లవారి గింజలను వడకట్టి ముఖం కడుక్కున్న వెంటనే ఆ నీటిని తేనెతో కలిపి తీసుకోవాలి. ఎసిడిటీని తగ్గించుకోవడానికి ఈ చిట్కా చాలా బాగా పనిచేస్తుంది.




**బెల్లం:** భోజనం చేసిన వెంటనే చిన్న బెల్లం ముక్కను బుగ్గలో ఉంచుకొని నెమ్మదిగా ఆ రసాన్ని మింగాలి. కడుపులో ఎసిడిటీని తగ్గించడానికి ఇది దోహదం చేస్తుంది.



**అలోవెరా జ్యూస్:** చాల పరిశోధనల ప్రకారం, గ్యాస్ట్రిక్ ఆమ్లం ఏర్పడటానికి కారణం అయ్యే బ్యాక్టీరియాను నాశనం చేయడానికి అలోవెరా బాగా సహాయపడుతుంది.

అలో వెరాలో విటమిన్ ఎ, బి1, బి2, బి3, సి మరియు ఇ వంటి విటమిన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది గుండెల్లో మంటను తగ్గిస్తుంది.



**లికోరైస్:** ఈ మూలికలో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వల్ల ఇది గుండెలో మంటను తగ్గించే సమర్థ వంతమైన మందుగా పనిచేస్తుంది. లికోరైస్ కొలెస్ట్రాల్ తిరిగి ఏర్పడటాన్ని నిరోధిస్తుంది. గాస్ట్రిక్ ఆమ్లం ఏర్పడకుండా నివారిస్తుంది.

## హార్మోనుల అసమతుల్యతను గుర్తించడం ఎలా...?



ప్రస్తుత కాలంలో హార్మోనల్ ఇంబ్యాలెన్స్ అనేది సర్వ సాధారణంగా మారింది. అందుకు ముఖ్య కారణం ఒత్తిడితో కూడిన జీవన శైలి మరియు తీసుకొనే అనారోగ్యకరమైన ఆహారం. దాంతో శరీరంలో హార్మోనల్ అసమతుల్యత ఏర్పడి అనేక సమస్యలకు దారి తీస్తుంది. అయితే హార్మోనుల అసమతుల్యత వల్ల పురుషుల కంటే స్త్రీలకే ఎక్కువ సమస్యల ఎవురౌతుంటాయి. ముఖ్యంగా మనిషి జీవించడానికి శ్వాస ఎంత అవసరమో ఆరోగ్యంగా ఉండడానికి హార్మోనులు కూడా అంతే ముఖ్యం. గర్భాశయంలో పిండంగా ఏర్పడినప్పటి నుంచి మనిషి జీవించి ఉన్నంత వరకు శరీరం మీద హార్మోన్ల ప్రభావం ఉంటుంది. ఈ హార్మోన్‌లు ఎక్సోక్రైన్, ఎండోక్రైన్ అని రెండు రకాలు. ఎక్సోక్రైన్ గ్రంథులు విడుదల చేసే స్రావాలు నాళాల ద్వారా స్రవిస్తాయి. ఎండ్రోక్రైన్ గ్రంథులకు నాళాలు ఉండవు, వీటి నుంచి వెలువడిన హార్లోన్లు రక్తంలో కలసి శరీరమంతా వ్యాపిస్తాయి. ఎక్సోక్రైన్ గ్రంథులకు ఉదాహరణలుగా స్వేదగ్రంథులు, కాలేయాన్ని చెప్పవచ్చు. కాలేయం, క్లోమం జీర్ణరసాలను ఉత్పత్తి చేస్తాయి. పిట్యుటరీ గ్రంథి, థైరాయిడ్ గ్రంథి, పారాథైరాయిడ్, ఎడ్రినల్ గ్రంథులు ఎండోక్రైన్ గ్రంథులకు ఉదాహరణలు. మగవారిలో వృషణాలు, స్త్రీలలో అండాశయాలు కూడా ఎండోక్రైన్ గ్రంథులకు ఉదాహరణలు. హార్మోనులు తగినంత విడుదల కావాలి. అవసరానికి మించి విడుదలైనా, తక్కువగా విడుదలైనా దుష్పరిణామాలు కలుగుతాయి. హార్మోన్ల విధులు: హార్మోన్లు మానసిక శారీరక ఎదుగుదలకు ఉపయోగపడతాయి జీవప్రక్రియ, శరీర నియంత్రణ, సంతానోత్పత్తి, వయసుకు తగిన మార్పులు, శారీరక విధులు ఆలోచన, ఆవేశం, సెక్స్ హార్మోన్‌ల వల్లనే కలుగుతాయి శరీరంలో గ్లూకోజ్ నియంత్రణ ఇన్సులిన్ పాత్ర హార్మోనుల అసమతుల్యత వల్ల ఏర్పడే సమస్యలు: థైరాయిడ్‌లోపం కారణంగా పిల్లల్లో మతిమరుపు, బరువు పెరగడం, జుట్టురాలడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనిని హైపోథైరాయిడిజమ్ అంటారు. ఆడపిల్లల్లో నెలసరి సమస్యలు, మొటిమలు, ఎదుగుదలలోపం, అతి బరువు, అవాంఛిత రోమాలు వంటి లక్షణాలు ఉంటాయి. మగపిల్లల్లో మొటిమలు, ఛాతీ ఎక్కువగా ఉండడం, జుట్టురాలడం, మీసాలు, గడ్డాలు రావడంలో లోపాలు హార్మోన్‌ల వల్ల వచ్చే సమస్యలే. అలాగే గ్రోత్ హార్మోన్ ఎక్కువ తక్కువలు కూడా పొడవు పెరగడం మీద ప్రభావం చూపిస్తాయి. నిదానంగా పెరగడాన్ని డ్వార్ఫిజమ్, వయసుకు మించి పెరగడాన్ని జైగాంటిజమ్ అంటారు.

మహిళల్లో సంతానసాఫల్య సమస్యలు, బరువు పెరగడం, అవాంఛితరోమాలు, అండాశయంలో తిత్తులు, హైపర్‌థైరాయిడ్, కుషింగ్ వ్యాధి, మెనోపాజ్ దశలో సమస్యలు, మగవారిలో వీర్యకణాలు తక్కువగా ఉండడం, సెక్స్ సమస్యలు వంటివన్నీ హార్మోన్ తేడాల వల్ల వచ్చే సమస్యలు. ఈ విధంగా హార్మోన్‌లు పుట్టినప్పటి నుంచి చివరివరకు మానవశరీరంలో అమోఘమైన పాత్రను పోషిస్తాయి. మరి మనలో హార్మోనుల ఎక్కువ తక్కువ (హార్మోనుల అసమతుల్యత)ఉందనే తెలుసుకోవడానికి కొన్ని లక్షణాలు క్రింది విధంగా...

**వేడిగా ఆవిర్లు** : సడెన్ గా మీ శరీరం నుండి లేదా చెవుల ద్వారా వేడి గాలులు వస్తున్నట్లు అనిపిస్తుంది. ఈ లక్షణం మీరు మోనోపాజ్ దశ చేరుకోబోతున్నట్లు కూడా తెలిపే లక్షణమే. హార్మోనుల అసమతుల్యత వల్ల కూడా మీలో ఈ సమస్య ఎదురు కావచ్చు. **సడెన్‌గా బరువు పెరగడం**: మీరు రెగ్యులర్ గా వ్యాయామం చేయకపోయినా.. సరిగా భోజనం చేయకపోయినా..కూడా మీరు బరువు పెరుగుతుంటారు. ఇది కూడా హార్మోణుల అసమతుల్యత వల్లే అని గ్రహించాలి.

**రుతుక్రమంలో తేడాలు** : ఫీమేల్ హార్మోనుల వల్లే స్త్రీలో ప్రతి నెలా రుతుక్రమం వస్తుంటుంది. కాబట్టి శరీరంలో ఏదైనా హార్మోనుల అసమతుల్యత వల్ల రుతుక్రమంలో కూడా తేడాలు ఏర్పడుతాయి. రుతక్రమం చాలా ఆలస్యంగా రావడం లేదా లేదా అనుకున్న డేట్ కంటే ముందుగా అయిపోవడం జరుగుతుంది.



**చెమటలు** : హార్మోనుల తేడా వల్ల మీలో అధిక చెమటలు..వేడి కలగడానికి కారణం అవుతుంది.

హార్మోనులు మార్పు చెందడం వల్ల మీరు అధిక చెమటలు మరియు అలసటకు కారణం అవుతుంది.

**చీకాకు**: మహిళలు మరియు వారి మానసిక ఆందోళన మీద చాలా జోకులే ఉన్నాయి. అయితే , అవి తమాషా కాదు డిప్రెషన్ మరియు శరీరంలో ఉష్ణోగ్రతలో మార్పులు ఇవన్నీ చాలా సాధారణంగా ఏర్పడుతుంటాయి. అందుకు కారణం హార్మోనల్ ఇన్ బ్యాలెన్స్

**లైంగిక జీవితం మీద అనాసక్తత**: మీరు ఎప్పుడైతే వేడి ఆవిర్లకు గురిఅవుతున్నారో మరియు మీరు ఎటువంటి కారణం లేకుండా విసుగు చెందుతున్నా..ఖచ్చితంగా మీ లైంగిక జీవితం మీద ప్రభావం చూపుతుంది.

**సంతాన లోపం:** సంతానం కలగకపోవడం. కొంత కాలంగా గర్భధారణకోసం ప్రయత్నం చేస్తున్నా సంతాన కలగకపోవడం, అప్పుడు మీరు ఖచ్చితంగా హార్మోనల్ టెస్ట్ చేయించుకోవడం దానికి తగ్గవిధంగా డైయట్ ను ఫాలో అవడం చాలా అవసరం.

**జుట్టు ఊడిపోవడం:** హార్మోనుల వల్ల హెయిర్ గ్రోత్ ఉంటుంది . మీకు హై హార్మోనల్ స్థాయిలు ఉన్నప్పుడు, మీ హెయిర్ గ్రోత్ చాలా వేగవంతంగా..మందగా పొడవుగా పెరుగుతాయి. అయితే హార్మోనుల అసమతుల్యత వల్ల మీ జుట్టు చాలా వరకూ నష్టపోవాల్సి ఉంటుంది.

**తల దిమ్మగా ఉండటం:** హార్మోనులు మీ శరీరంలో ప్రతి అవయవానికి చేరే రక్తంలో మిలితమై ఉంటుంది కాబట్టి, హార్మోనులు మీ శరీరంలో ప్రతి భాగం ప్రభావితం అవుతుంది. హార్మోనులు అసమతుల్యత వల్ల మీ చురుకైన మెమరీ విఫలమైతే మీరు మతిమరుపుకు దారితీస్తుంది.

## సీఓపిడి తో జాగ్రత

### ఆస్థమా, అలర్జీ, బ్రాంకైటిస్

మనం ప్రతి రోజు తినే ఆహారం, తాగేనీరు కాదు పీల్చే గాలి కూడా పరిశ్రుభంగా ఉండాలి. లేకపోతే ఊపిరితిత్తులు దెబ్బతిని అది క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మోనరి డిసీజ్(సీఓపిడి), ఆస్థమా, అలర్జీ, బ్రారైటిస్ వంటి వ్యాధులకు దారితీయవచ్చు. సీఓపిడి ఇది హఠాత్తుగా వచ్చేది కాదు. కొన్ని ఏళ్ళపాటు చాపకింద నీరులా వ్యాధి కొనసాగుతూ ఒక స్థాయికి వచ్చే సరికి మనిషిని కంగదీస్తుంది.

సఓపిడి బాదితుల్లో 70శాతం మంది సిగరెట్లు తాగేవారే కావడం గమనార్హం. ఇతరు లు వదిలే సిగరెట్ పొగవల్ల సీఓపిడి 130శాతం పెరుగుతోందని తేలింది. క్యాబేజీ, గోబిపువ్వు, బ్రకోలీ వంటి కూర గాయల్లో ఐసోదియోనయనేట్లు అధికంగా ఉంటారు. ఇవి పొగవల్ల ఊపిరితిత్తులు దెబ్బతినకుండా అడ్డుకుంటారు

అప్పుడు చేయడానికి యేమి ఉండదు. దీనికి ప్రధాన కారణం ధూమపానమే. సిగరెట్ తాగినా, చుట్టతాగినా, బీడీలు ఇవన్నీ సీఓపిడి వ్యాధిని కలిగించేవే. ఇది పురుషుల్లోనే కాదు స్త్రీలలో కూడా కనిపిస్తుంది. స్త్రీలలో పంజాబ్, కాశ్మీర్ వంటి చలి ప్రదేశాలలో కనిపిస్తోంది. ఆస్తమా కూడా ఊపిరితిత్తుల సంబంధ వ్యాధే కాని ఇది ఆయా సీజన్లలో వస్తుంది, పోతుంది. సీఓపిడి అలా కాదు వచ్చిందంటే పోదు. పైగా క్రమేపి ముదురుతూ ఉంటుంది. దీని వల్ల ఆయాసంతో పాటు జ్వరం, కళ్ళి సమస్యలు ఉంటాయి. కొందరు ఎంత తిన్నా బరువు తగ్గుతుంటారు.

**లక్షణాలు.....** సీఓపిడి లక్షణాలు మొదట ఎక్కువగా దగ్గుతూ ఉండటం, ఒక్కోసారి దగ్గులో శ్లేష్మం కూడా రావచ్చు. కాస్త గట్టిగా పనిచేస్తే, త్వరగా నడిస్తే తగ్గినట్లు అనిపించవచ్చు.

ఇంకాస్త ముందిరితే శారీరక పనుల్లో కష్టం అనిపించడం, జలుబు, ఛాతి ఇన్‌ఫెక్షన్‌ల నుంచి ఆలస్యంగా కోలుకోవడం, విపరీతమైనప్పుడు మెట్లు ఎక్కలేని పరిస్థితి, గదిలో ఓ మూల నుంచి మరో మూలకు నడవలేని పరిస్థితి, చివరకు విశ్రాంతి తీసుకున్నా అలసిపోతుంటారు.

**కారణాలు.....** ఈ వ్యాధి ఎక్కువగా ధూమపానం చేసే వారిలో ఎక్కువ. పరోక్ష ధూమపానం వల్ల క్రానిక్ బ్రాంకైటిస్ లక్షణాలు కనిపిస్తాయి. వాతావరణ కాలుష్యం, వత్తులు (వడ్రంగులు, మైనింగ్‌లో పనిచేసేవారు, రోడ్లు శుభ్రంచేసేవారిలో) గ్రామీణ ప్రాంతాల్లో కట్టెల పొయ్యిలు వాడే స్త్రీలు, నగరాల్లో వాహనాల నుంచి వెలువడే కాలుష్యకారకాలు పీల్చడం కూడా రిస్కే. వీటితో పాటు కొంతమందిలో వంశపారంపర్యంగా కూడా సీఓపిడి రావచ్చు.

# విశాఖ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ల ప్రమాణోత్సవ దృశ్యమాలిక



























**VIJAYABHANU - Visakhapatnam**

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com